వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 5, ఏప్రిల్, 2023 16 పేజీలు

## బంగారు తెలంగాణే కేసీఆర్ లక్ష్యం



16లో.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 32
సహర్
ఉ॥ 04 : 42



# రైతుల గోస వినేదెవరు?

- ఏకో సెన్సిటీవ్ జోన్ పేరా రైతులకు ఇక్కట్లు
- పట్టా భూముల్లో భారీగా ఇసుకమేటలు
- తీవ్రంగా నష్టపోతున్న రైతాంగం
- పట్టించుకోని జిల్లా అధికార యంత్రాంగం
- హైకోర్టు ఉత్తర్వులు అమలుకు నోచుకోని వైనం



2 లో..

ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త : ఏటూరునాగారం మండలం గోదావరి తీర ప్రాంత రైతుల గోస వినే వారే కరువయ్యారు. గోదావరి ఉధృతికి రైతుల పంట పొలాల్లో భారీగా ఇసుక మేటలు వేసి ఎన్నో ఏళ్ళు గడుస్తున్నా వాటిని తొలగించే నాధుడే కరువయ్యారు. వందల ఎకరాల భూమి గోదావరి కలిసిపోతున్న చూస్తూ ఉండిపోతున్నారే తప్ప ప్రత్నామ్నాయ చర్యలు చేపట్టడం లేదు.

ఇసుక మేటలు తొలగించేందుకు ప్రభుత్వం పనులు ఇచ్చిన ఫారెస్టు అధికారులు ఏకో సెన్సిటివ్ జోన్ పేరుతో తవ్వకాలను అడ్డుకుంది. రైతులకు గతంలోనే ఇచ్చిన పట్టాల అనుకూలంగానే అట్టి భూముల్లో ఇసుక తవ్వకాలు ప్రభుత్వం అన్ని నియమ నిబంధనలు పరిశీలించిన మేరకు అనుమతులు ఇచ్చింది. కానీ అటవీ శ్రాఖ అధికారుల అత్యుత్సాహం రైతులకు శాపంగా మారింది. రైతుల పట్టా భూముల నుండి ఇసుక తవ్వకాలు చేపట్టిన సందర్భాల్లో పనులను అడ్డుకుని వారిపై కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తుంది. రైతులు పలుమార్లు ఇసుక తవ్వకాలను అడ్డుకోవద్దని కలెక్టర్ స్థాయి అధికారులు దృష్టికి తీసుకెళ్ళిన గాని ఫలితం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# లీకేజీ కాదు కాపీయింగ్



వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్

2లో..

వరంగల్ క్రైం ప్రభాతవార్త

ఉమ్మడి వరంగల్ జల్లాలో పదో తరగతి పరిక్షలో హిందీ పేపరు బయటకు వచ్చిందే తప్పా లీకు కాలేదని వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి. రంగనాథ్ అన్నారు. మంగళవావరం తాజాగా హిందీ క్వశ్చన్ పేపర్ సైతం వాట్సాప్ గ్రూప్‌లో చక్కర్లు కొట్టడం తల్లిదండ్రుల్లో ఆందోళన రేకెత్తించింది. ఈ తరుణంలో హిందీ క్వశ్చన్ పేపర్ పరీక్ష సమయంలోనే బయటకు వచ్చిన విషయాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ధృవీకరించారు. పేపర్ బయటకు వచ్చిన అంశంపై సైబర్ క్రైమ్ దర్యాప్తు కొనసాగించి అసలు దొషులైన ఒక మైనర్‌తో పాటు మరో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశామని మిగతాది విచారణలో తెలుస్తందని అన్నారు.

## మహిళ వైద్యశిబిరాలను వినియోగించుకోవాలి



2లో..

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ శ్వేతా మహంతి

స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త : ఆరోగ్య మహిళా వైద్యశిబిరాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని రావ్రైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ శ్వేతా మహంతి తెలిపారు. మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్ కమ్యూనిటి హెల్త్‌సెంటర్‌లో ప్రతీ మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ వైద్యశిబిరాలను ఆమె పరిశీలించారు.

## ఉద్యోగులకు ఆరోగ్య మహిళ పరీక్షలు నిర్వహించాలి

కురవి, ఏప్రిల్04, ప్రభాతవార్త ఆరోగ్య మహిళ స్క్రీనింగ్ పరీక్షలు ముందుగా మహిళా ఉద్యోగినిలకు, ప్రజాప్రతినిధులకు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు.



16లో..

## పదవ తరగతి పరీక్షా సరళిని పరిశీలించిన కలెక్టర్



16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ పట్టణంలో మంగళవారం నాడు నిర్వహించిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమశాఖ పాఠశాల సెంటర్ ఎ, సెంటర్‌బి, సెయింట్‌పాల్స్ హైస్కూల్, స్టేషన్‌రోడ్డులోని ప్రభుత్వ పాఠశాలలో పరీక్షా సరళిని కలెక్టర్ పరిశీలించారు.

# రైతుల గోస వినేదెవ్వరూ..

(మొదటి పేజీ తరువాయి..)

ఈ విషయాన్ని జిల్లా యంత్రాంగం రైతుల కోసం పట్టించుకోకపోవడంతో చేసేదేమీ లేక బాధిత రైతులందరూ కలిసి హై కోర్టును ఆశ్రయించారు. హై కోర్టులో రైతులకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికి కూడా తీర్పును అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, దీని వెనకాల ఆంతర్యం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతుల భూముల్లో పేరుకుపోయిన ఇసుక మేటలు తీసివేస్తే సాగుకు అనుకూలించడంతో పాటు బాధిత రైతాంగానికి ఇసుక ద్వారా ఆర్థిక చేయూత అందుతుందని ఆశ పడుతున్నా ఫలితం లేకుండా పోతుంది. గత రెండు సంవత్సరాల నుండి అనేక పొంతలు గోదావరి ఇసుక మేటలతో రైతు పట్టా భూముల్లో పంటలు పండించుకోలేని రైతులు హై కోర్టు ఆదేశాలను తుంగలో తొక్కుతూ కుంటి సాకులుతో రైతుల కడుపులు కొడుతున్నారు. పది లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక మేటలను మిషనరీ లేకుండా తీయాలంటూ తిరకాసు పెడుతున్నారు. ప్రొసిడీంగ్స్ ఇచ్చినట్లే ఇవ్వడం అవసరం లేని అడ్డంకులు పెట్టడం, రైతుల కోసం సీనియర్ అడ్వకేట్ రమేష్, విశ్వనాథ్‌లు, మూడు సంవత్సరాల అలుపెరుగని పోరాటం రైతుల కోసం చేస్తున్నారు. హై కోర్టులో రైతుల పక్షాన వాదన వినిపిస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. హై కోర్టు రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికి ఫలితం లేకుండా పోతుంది. రైతుల కోసం మూడు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ఫలితం లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హై కోర్టు ఉత్తర్వులను సైతం జిల్లా యంత్రాంగం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు.

**కలెక్టర్ చొరవ చూపాలి .. బాధిత రైతాంగం**

ఎన్నో ఏళ్ళుగా భూములను కోల్పోయిన రైతులు అవస్తలు పడుతున్నా ప్రభుత్వం కానీ, పాలకులు కానీ పట్టించుకోవడం లేదని బాధిత రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ చొరవ చూపి రైతులకు న్యాయం చేయాలన్నారు. ఇసుక మేటలు తీస్తే ఎంతో ప్రయోజనంఉంటుందని రైతులు వాపోతున్నారు. నమ్ముకున్న భూమి ఇసుకమయం కావడంతో జీవన ఉపాధి కరువైందని, దీంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ చూపి రైతుల భూముల్లో పేరుకుపోయిన ఇసుకను తీసి ఆదుకోవాలని బాధిత రైతులు శ్రీరాముల ఆనందం, శ్రీనివాస్, చిటమాట ధనలక్ష్మి, బొప్పన శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ఎర్రమనేని నాగేశ్వరరావు, గీకురి లింగయ్య, గీకూరి పెద్దలక్ష్మి, అలుగు సారయ్య కోరుకుంటున్నారు.

## మహిళ వైద్యశిబిరాలను వినియోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఈసందర్భంగా కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ ద్వారా ఇప్పటివరకు 320మందిని పరీక్షించడం జరిగిందని అందులో 24మందిని జిల్లా ఆస్పత్రికి రెఫర్‌చేయడం జరిగిందని, సాధ్యమైనంత వరకు వైద్యసేవలు ఇక్కడే అందించడం జరుగుతుందని ప్రభుత్వ సూచనల మేరకు వారికి కావాల్సిన వైద్యపరీక్షలు చేస్తున్నట్లు డాక్టర్ ఆమెకు వివరించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు ఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో ఆరోగ్య మహిళా అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రతీ మంగళవారం ఈ వైద్యశిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరాలలో ఆడవారికి సంబంధించిన వివిధ ఎనిమిది రకాల వైద్యపరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారిని జిల్లా ఆస్పత్రికి రెఫర్‌చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అక్కడ పరీక్షల నిర్ధారణ తీవ్రతను బట్టి హైదరాబాద్‌కు రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. మహిళలందరూ ఈ వైద్యశిబిరం ద్వారా వైద్యపరీక్షలు నిర్వహించుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని ఆమె కోరారు. ఈ వైద్యపరీక్షల్లో పాల్గొన్న ప్రతీ మహిళకు వైద్యపరీక్షలు నిర్వహించి దాని నివేదికను ల్యాబ్ రిపోర్ట్స్‌ను స్వయంగా పరిశీలించి ఇక్కడ అందుతున్న సేవల గురించి కమిషనర్ సంతృప్తి వ్యక్తంచేస్తూ వైద్యసిబ్బందిని అభినందించారు. ఈకార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణార్‌రాజు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.సుధీర్, వైద్యాధికారులు సంధ్యారాణి, డా.ప్రసన్న, కృష్ణ, సంధ్యా, డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, ఎపీఎం కవిత, హెచ్‌వో సాంబయ్య, వెంకటస్వామి, స్టాఫ్‌నర్సులు రజని, సునీత, ఆశాజ్యోతి, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య సన్నిధిలో ఆనందోత్సాహం నడుమ..

# వసంతోత్సవం

**ఆద్యంతం శ్రీరామనామ స్మరణ మధ్య ఆనంద క్రీడ ● పాల్గొన్న భక్తులు**





**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వసంతపక్ష పుష్కర బ్రహ్మోత్సవాలలో భాగంగా పట్టాభిషిక్తుడైన కళ్యాణ సీతా రాముడికి మంగళవారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు అర్చకస్వాములు వసంతోత్సవం ఘనంగా నిర్వహించారు. అర్చకస్వాములు దేవస్థానం ఆవరణంలోని బేడా మండపంలో సీతారాముల ఉత్సవమూర్తులను ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వసంతాలు చల్లి శాస్త్రోక్తంగా వసంతోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని, కన్నులారా శ్రీస్వామి వారి మహోత్సవం వీక్షించి పునీతులయ్యారు. అనంతరం తిరువీధి సేవ కార్యక్రమంలో భాగంగా శ్రీసీతారామచంద్రమూర్తి సూర్యప్రభ వాహనంపై ఆశీనులై స్వయంగా ప్రజల మధ్యకు వెళ్ళి దర్శనమిచ్చారు. అదేవిధంగా రాత్రి 8 గంటల నుంచి 9 గంటల వరకు శ్రీసీతారాముల వారిని గజ వాహనంపై ఆశీనులై ప్రజలకు దర్శనమిస్తారు. తిరువీధి సేవ కార్యక్రమంలో భాగంగా సూర్యప్రభ, గజ వాహనాలపై దర్శనమిస్తున్న శ్రీసీతారామ చంద్రమూర్తుల వారిని దర్శించుకునేందుకు స్థానికులు, చుట్టుపక్కల భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీస్వామి వారిని కన్నులారా వీక్షించి పునీతలయ్యారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన శిక్షణా ఐపీఎస్ అధికారి అవినాష్ కుమార్

**ఖమ్మం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**

ఐడీవోసీలోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌ను శిక్షణా ఐపీఎస్ అవినాష్ కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా అవినాష్ కుమార్‌ను కలెక్టర్ అభినందించారు.



# లీకేజీ కాదు కాపీయింగ్

(మొదటి పేజీ తరువాయి..)

పేపర్ బయటకు వచ్చిన పెషయం మీడియా ద్దారానే మాకు తెలిసిందని ఎగ్జామ్ ప్రారంభమైన గంట తర్వాత పేపర్ వాట్సాప్ గ్రూప్ ద్వారా బయటకు వచ్చిందంటే దాదాపు సగం పరీక్ష అయ్యాక వచ్చిందన్న మాట కాబట్టి దీనిని లీక్ అనడం సరికాదని అన్నారు. పరీక్ష మధ్యలో ఉండగానే పేపర్ బయటకు వచ్చిందనే మేం భావిస్తున్నామని ఒక మీడియా ఛానెల్ మాజీ రిపోర్టర్ ద్వారా పేపర్ సోషల్ మీడియాలోకి వచ్చిందని ఈ అంశంపై సైబర్ క్రైం పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరుగుతోందని అన్నారు. దోషలను సకాలంలో అరెస్టు చేసిన కాజీపేట ఎసిపి శ్రీనివాస్, ఎసిపి తిరుమల్, సైభర్ క్రైం విభాగం ఇన్స్‌పెక్టర్ జనార్ధన్ రెడ్డి, కమలాపూర్ ఇన్స్‌పెక్టర్ సంజీవ్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పశ్నాపత్రాల లీకుచేస్తే సిబ్బందిపై

# కఠిన చర్యలు తీసుకుంటాం

**పరీక్షల నిర్వహణలో అత్యంత అప్రమత్తంగా, పటిష్ట నిఘా ఉండాలి**

**పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు**

**టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనుదీప్**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:**



విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఎంతో ప్రతిష్టాత్మకమైన పరీక్షలను ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలు నిర్వహణపై మంగళవారం రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ, విద్యుత్, పోస్టల్, ఆర్‌టీసీ, మున్సిపల్, రవాణా, చీఫ్ సూపరింటెండెంట్‌లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరీక్ష కేంద్రాల్లోకి ఎవరు సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు వంటివి తీసుకెళ్లడానికి అనుమతి లేదని, పటిష్ట పర్యవేక్షణ నిశితి పరిశీలన చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ పటిష్టంగా అమలు చేయాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్సు కేంద్రాలు మూసి ఉంచాలని, ఏదేని అక్రమాలకు పాల్పడినా, ప్రశ్నాపత్రాలు లీకు చేసినా సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పరీక్షలు నిర్వహణలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, పటిష్ట నిఘా ఉండాలని అన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఎంతో ప్రశాంతంగాపకడ్బందీగా నిర్వహించామని, అదే స్ఫూర్తితో పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. ఇప్పటికే రెండు పరీక్షలు పూర్తి కాగా మిగిలిన నాలుగు పరీక్షలు ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా నిర్వహించాలని చెప్పారు. పరీక్షా కేంద్రాలను తహసీల్దార్లు, ఎంపీడీవోలు తనిఖీలు చేయాలని చెప్పారు. ప్రశ్నాపత్రాలు, జవాబుపత్రాలు తీసుకెళ్లడంలో అత్యంత జాగ్రత్త వహించాలని అన్నారు. ఏదేని పొరపాటు జరిగినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ రమేష్, జిల్లా వైద్యాధికారి శిరీష, పంచాయతీ అధికారి రమాకాంత్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఆన్లైన్ సేవలు బంద్

**వీఓఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి**

**ఏపిఎంకు సమ్మె నోటీసును అందజేసిన విఓఏలు**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

మండలంలోని వీఓఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వీఓఏలు మంగళవారం ఐకేపీ ఏపీఎం నాగార్జునకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీఓఏలకు సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హులైన వారికి సిసిలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 16 వరకు అన్ని రకాల ఆన్లైన్ పనులు నిలిపివేస్తున్నట్లు వారు సమ్మె నోటీసులో పేర్కొన్నారు. ఈనెల 17 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరావాదిక సమ్మె చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి, కమాల్.బి, నాగమణి, శివ, గాదే నాగమణి, పోచమ్మ, మండల విఓఏలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదవాశాత్తు గీతాకార్మికుడికి గాయాలు

**- పరామర్శించిన మోకుదెబ్బ ర్త్రాష ప్రధాన కార్యదర్శి**

**ఖానాపురం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు గీతాకార్మికుడు గాయపడిన సంఘటన మండలంలోని అయినపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే రాగంపేట వాస్తవ్యుడు మంగళవారం ఉదయం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు క్రింద పడగా చాతికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా విషయం తెలుసుకున్న మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ బాదితున్ని ఎంజీఎం ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద గీత కార్మికుడైన ఊడ్గుల కాశీనాథంకు ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ, గౌడ సంఘం తరుపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఎక్స్‌గ్రేషియా, ఎక్సైజ్ శాఖకు దరఖాస్తు చేసుకుందామని కుటుంబ సభ్యులకు భరోసానిస్తూ అధైర్యపడవద్దని తనవంతుగా



ఎక్స్‌గ్రేషియా మంజూరు కోసం కృషి చేస్తానని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. వృత్తినే జీవనాధారంగా నమ్ముకొని ప్రమాధకరమైన వృత్తి నిర్వహిస్తున్న గీతాకార్మికుడి కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంగౌడ్, సంఘం పెద్ద మనుషులు కొయ్యడ ఉప్పలయ్యగౌడ్, మెరుగు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యక్రమాలన్నింటిని సమర్ధవంతంగా నిర్వహించాలి



**చెన్నారావుపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వైద్య ఆరోగ్య కార్యక్రమాలన్నింటిని విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి డా.వెంకటరమణ అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. ఆసుపత్రిలో రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే ప్రతి మంగళవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహిళా ఆరోగ్యం కార్యక్రమం ఎలా కొనసాగుతుందో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఇందుకు వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా పని చేయాలన్నారు. దీర్ఘకాలిక వ్యాదులతో పాటు సీజనల్ వ్యాదులపై ప్రజలను అప్రమత్తం చేస్తూ సకాలంలో వైద్య సేవలు అందించాలన్నారు. అలాగే ప్రసవాలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగేలా చూడాలన్నారు. కాబాల్సిన మందులు అందుబాటులో ఉన్నందున సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డీప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డా.ప్రకాష్, వైద్యాధికారి డా.సరోజ తదితరులు ఉన్నారు.

# దేశాయిపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**దుగ్గొండి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**

మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు వర్షాకాలంలో మట్టి రోడ్లతో ఇబ్బందులు పడకుండా ఉండాలని పనులను ప్రారంభిస్తున్నామన్నారు. గ్రామాల అభివృద్దే కేసిఆర్ లక్ష్యమన్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో మౌళిక వసతులను కల్పించే విధంగా చేస్తుందన్నారు. ఈ సీసీ రోడ్డుకు ఇజీఎస్ పథకం నుండి రూ.10లక్షలు మంజూరి అయ్యాయన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాషం పోషాలు, సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు, ఎంపిటి మోర్తాల రాజు, ఉపసర్పంచ్ రవి, పంచాయతీ కార్యదర్శి రజియా, కుర్తాల రాజీరు, మోర్తాల రాజేశ్వర్‌రావు, కిషన్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగిన యువకుడు మృతి

**గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**

కళాశాలకు వెళ్లడం లేదని తల్లి మందలించిందన్న కోపంతో పురుగులమందు తాగిన మండలంలోని పొనుగోడు సమీపంలోని కోయగూడెం గ్రామానికి చెందిన చెర్ప వేణు (18) చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్ఐ దిలీప్ తెలిపారు. ఈనెల 1న పురుగుల మందు తాగిన వేణును వెంటనే కుటుంబ సభ్యులు గూడూరు సిహెచ్‌సికి తరలించి చికిత్స చేయించారని, అతని పరిస్థితి మరింత విశమించడంతో ఎంజిఎంకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు తల్లి యాకమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు

## ముమ్మరంగా పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల విస్తృత తనిఖీలు

**కన్నాయిగూడెం, ప్రభాతవార్త :**



మావోయిస్టుల యాక్షన్ టీంలు అలజడి నేపథ్యంలో కన్నాయిగూడెం ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో మండలంలో పలు గ్రామాలలోని ప్రధార హదారిపై ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాలను రిజిస్ట్రేషన్ కార్డ్స్, ఆధార్ కార్డులను పరిశీలించారు. అనుమానస్పద కొత్త వ్యక్తులను విచారించారు. అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీవిల్ సీఆర్‌పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**జఫర్‌గడ్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**



మండలంలోని తమ్మడపల్లి జి గ్రామానికిచెందిన పల్లె ఎల్లయ్య రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఎస్ఐ మాధవ్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తమ్మడపలిన గ్రామంలో గల కాటమయ్య గుడి సమీపంలో సోమవారం పల్లె ఎల్లయ్య మరో వ్యక్తితో కలిసి పాలకుర్తి నుంచి ద్విచక్రవాహనంపై తమ్మడపల్లి గ్రామానికి వస్తుండగా ముందు వెళ్లుతున్న ట్రాక్టర్‌ను ఓవర్‌టేక్ చేయపోయి ఎదురుగా వస్తున్న వాహనంను ఢీకొనడంతో అదుపుతప్పి ట్రాక్టర్ కింద పడడంతో ట్రాక్టర్ అతడి మీదకు ఎక్కడంతో ఎల్లయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. ఈమేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గీతా కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**చెన్నారావుపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**

గాయపడిన గీతా కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ మండల కమిటీ అద్యక్షులు వడ్లకొండ రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన ఇలసరపు ఐలయ్య సోమవారం సాయంత్రం ప్రమాధవశాత్తు తాడిచెట్టుపై నుండి క్రిందపడటంతో గాయాలైన విషయం తెలిసిందే. ఈ మేరకు మండల కమిటీ అధ్యక్షులు గ్రామానికి చేరుకొని బాదిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తిని నమ్ముకొని జీవించే గౌడ కులస్తులకు ఇలాంటి ఆపద సమయంలో అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్న రమేష్‌గౌడ్, గౌరవ అధ్యక్షులు చీకటి పెద్ద రాజు, అమీనాబాద్ గౌడ సంఘం అద్యక్షులు సాగర్‌గౌడ్, అంబాల శ్రీనివాస్, గంగాపురపు వెంకటనర్సు తదితరులు ఉన్నారు.

## గిరిజనులు ప్రభుత్వానికి రుణపడి ఉంటారు

**- ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షుడు**



**చెన్నారావుపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**

గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దమే కాక గిరిజనుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి గిరిజనులు ఎల్లప్పుడు రుణపడి ఉంటారని సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు బాదావత్ విజేందర్ అన్నారు. కాగా నర్సంపేట పట్టణంలో గిరిజనభవనంను రాష్ట్ర ప్రభుత్వం మంజూరి చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం రూ.2కోట్లతో నర్సంపేటలో బంజార గిరిజన భవన్‌ను మంజూరు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నర్సంపేటలో భవనం మంజూరు కావడానికి కృషి చేసిన నర్సంపేట ఎమ్మెల్యే నర్సంపేట నియోజకవర్గంలోని బంజారులు ఎల్లవేలలా రుణపడి ఉంటారని ఆయన తెలిపారు.




# నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తప్పవు

**-జిల్లా సంయుక్త కలెక్టర్**

**కూరాకుల స్వర్ణలత**

మల్హర్‌రావు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్లలోని ఓసిపి బ్లాక్-1లో కోల్పోయిన కాపురం భూనిర్వాసితులకు కేటాయించిన ఆర్అండ్ఆర్ పునరావాస స్థలాల్లో నిర్వాసితులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు చేపడుతున్న అభివృద్ధి పనులను జిల్లా సంయుక్త కలెక్టర్ కూరాకుల స్వర్ణలత మంగళవారం పరిశీలించారు. పునరావాస స్థలంలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, అంగన్‌వాడీ, కమ్యూనిటీ హాలు,



వాటర్ ట్యాంక్, విద్యుత్ సౌకర్యాలకు సంబంధించిన పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంపై జేసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కంటి వెలుగు శిభిరాన్ని సందర్శించిన యంపిడిఓ

కాటారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిభిరాన్ని కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా కంటి వెలుగు శిభిరం నిర్వాహకులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. శిభిరానికి వచ్చిపోయే వారి వివరాలను సేకరించి మాట్లాడారు. వారికి శిభిరంలో నిర్వాహకులు చేస్తున్న సేవలపై ఆరా తీశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ఇబ్రహీంపల్లి సర్పంచ్ దబ్బెట సరోజన, క్యాంపు ఇంచార్జ డాక్టర్, పంచాయతీ కార్యదర్శి జిల్లెల్ల శేఖర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన జడ్పీటీసీ

చిట్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



మండలంలోని గ్రామపంచాయతీ శివారు రామచంద్రాపూర్‌కు చెందిన క్యాతం రాజ్యలక్ష్మీ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ గొర్రె సాగర్, సిఐ స్వామి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతురాలి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కే.నరేంద్ర చారి, రఘునందన్, ఆకుల రమేష్, బాలవేణి తిరుపతి, పప్పు రామచ్ చందర్, మండల సత్యం, పులి రవి, తోటకూరి భాస్కర్, గాజ అశోక్, సిరిపురం కుమారస్వామి, మడికొండ శ్రీనివాస రావు తదితరులు ఉన్నారు.

## వినియోగదారుల ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ

కాటారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

వినియోగదారుల ఫోరం క్యాలెండర్-2023 సంవత్సరంకు సంబంధించిన క్యాలెండర్‌ను మంగళవారం ఫోరం బాధ్యులు ఆవిష్కరింపజేశారు. కాటారం మండలకేంద్రంలోని తమశీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ జివాకర్ రెడ్డితో, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్‌తో, కాటారం ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ మాటేటి ప్రశాంతితో, కాటారం పోలీస్ ఎస్ఐ చంద్రగిరి శ్రీనివాస్‌లతో కలిసి వినియోగదారుల ఫోరం బాధ్యులు క్యాలెండర్‌లను ఆవిష్కరింపజేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షురాలు సృజన, ప్రధాన కార్యదర్శి రాకేష్ గౌడ్, కాటారం మండల అధ్యక్షుడు పోషం, కార్యదర్శి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సోమ శాంతకుమార్ జన్మదిన వేడుకలు

మహాముత్తారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



మహాముత్తారం మండల పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్ జన్మదిన వేడుకలను మంగళవారం మాదారం సర్పంచ్ అజీమా బేగం-అల్లాఉద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కొర్లకుంట సర్పంచ్ ముక్కెర నవీన్, పిఏసిఎస్ డైరెక్టర్‌లు వేల్పుల సమ్మక్క, సోదారి మల్లమ్మ, కంపే రాజయ్య, లింగమల్ల చిన్న రాజయ్య, కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వినుకొండ రాజిరెడ్డి, మహాముత్తారం మండల మహిళా విభాగం బిఆర్ఎస్ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, గ్రామశాఖ అధ్యక్షుడు జంగు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పోలం సమ్మయ్య, వార్డు సభ్యుడు బెల్లంకొండ వేణు, జిల్లా రైతు సమితి మెంబర్ బొబ్బిలి వెంకన్న. ములుగుపల్లి గ్రామ యూత్ అధ్యక్షుడు బూతం మధూకర్, మండల ప్రధాన కార్యదర్శి మేడిపల్లి సతీష్, జీలపల్లి యువత అధ్యక్షుడు తాళ్లలప్లి నగేష్, బిఆర్ఎస్ సీనీయర్ నాయకులు తెలంగాణ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ మహానగరం 22వ డివిజన్లోని 1స్ట్ బ్యాంక్ కాలనీ నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూప్‌లైన్ నిర్మాణం పనులను బస్వరాజు కుమారస్వామి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, డివిజన్ ముఖ్య నాయకులు జన్ను రైల్వే సుధాకర్, జన్ను యెసఫ్, జన్ను ప్రశాంత్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థిక సహాయం చేసిన సహచరులు

చిట్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన గీతా కార్మికుడు గుర్రం గట్టయ్య తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. 2001బ్యాచ్‌కి చెందిన తన సహచర బృందం గట్టయ్యకు ఆర్థిక సహాయం అందించేందుకు ఉపక్రమించారు. సుమారు 40మంది పూర్వ విద్యార్థులు కలిసి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఆకుల సతీష్, గంగాధరి రాజు, బుర్ర శ్రీధర్, బోళ్ల రాజేందర్, తుమ్మల రమేష్, గంపల మధూకర్, లటిక రాజు, గోనె రాజు, దెబ్బేట రాజు, బుట్టి కుమార్, సకినాల ప్రభాకర్, చిలుకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఆపదలో ఉన్న తనకు ఆర్థిక సాయం అందించిన మిత్రులకు గట్టయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## మంథని అసెంబ్లీ కన్వీనర్‌గా మోహన్ రావు

మల్హర్‌రావు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మంథని అసెంబ్లీ కన్వీనర్‌గా నియమించినందుకు మల్కా మోహన్ రావు మంగళవారం బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపి డాక్టర్ వివేక్ వెంటకస్వామికి అలాగే రాష్ట్ర నాయకులు చంద్రుటప్ల సునీల్ రెడ్డికి , జిల్లా అధ్యక్షుడు కన్నం యుగంధర్‌కు, వెన్నంపల్లి పాపయ్య, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, రావు రామనాథ్, ప్రబారి అనిల్ రెడ్డి, పెద్దపల్లి పార్లమెంట్ ఫుల్ టైమర్ సురేష్, వివిధ మండలాల అధ్యక్షులకు, రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ..నాపై నమ్మకం ఉంచి నాకు ఇచ్చినటువంటి బాధ్యతలను పూర్తిగా నేరవేర్చి మంథని అసెంబ్లీ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురడం కోసం సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# జీరో దందాలో మాకు మేమే సాటి...

**-జేసి అడ్డుకుంటే మేము ఆపడం ఉండదు...?**

**-ఎవరు ఎన్ని తనిఖీలు చేసుకున్న మారూటే సఫరేటూ..!**

**-ఇలాంటి షాంపిల్ సీన్‌లు ఎన్నో చూసి వచ్చాం..**

**-మల్హర్ మండల ఇసుక జీరో వ్యాపారుల కితాబు..?**

కాటారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

జీరో దందాలో మాకు మేమే సాటి అంటున్న జీరో దందా వ్యాపారుల నైజం ఆనోట ఈనోట బయట పడుతోంది. జేసి ఈరోజు వచ్చి అడ్డుకున్నారు కానీ మాపని మేమే చేసుకుంటాం అని తమ డైరెక్షన్‌లో జీరో దందా వ్యాపారులు తగ్గేదేలే అన్నట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలకు తావునిస్తోంది. ఓవరల్‌లోడ్ లారీలు, డీడిల మాటే వారికే అసలు తెలియదు..కనాఈ ఇంత భింకపట్టు ఉండడం వెనుకాల ఎవరి హస్తం ఉందనే అనూనాలు నెలకొనడం గమనార్హం. ఇంత బహిరంగంగా సహజ వనరులైన ఇసుక అక్రమార్జనకు పాల్పడుతుంటే సంబంధిత అధికారుల మాత్రం కంటి తుడుపు లాగా తనిఖీలు చేస్తూ వారి లబ్ది చేకూర్చుకుంటున్నారని బాహటంగానే చర్చలు కొనసాగుతున్నాయి. జీరో దందా వ్యాపారులకు ఎలాంటి అండదండలు లేనిదే ఇంతటి సాహసం చేస్తున్నారా, చేశారా అనే సందేహాలు లేకపోలేదు. గతంలో ఇసుక జీరో వ్యాపారంలో మేం ఉద్దండులం అని అలాంటి వ్యాపారులు బహిరంగంగా చెప్పుకోవడం గమనార్హం. ఏది ఏమైనా కానీ ప్రభుత్వ ఖజానాకు కుంటుపడేలా చేస్తున్నా ఇసుక జీరో దందా వ్యాపారులపై సరైనా వేటు వేస్తే కానీ వీరికి అడ్డుకట్ట వేసినట్లు అవుతుందని పలువురు చెప్పకనే చెబుతున్నారు.

# ప్రపంచ మానవ మనుగడ కోసం పంచ సిద్ధాంతాలను అవలంబించాలి

## - చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: ప్రపంచ మానవ మనుగడ కోసం పంచ సిద్ధాంతాలను అవలంబించిన గొప్ప సిద్ధాంతి మహావీర్ అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ చీఫ్‌విప్ మహావీర్ జయంతి వేడుకల సందర్భంగా హన్మకొండలోని అగ్గలయ్య గుట్ట జైన్ మందిరంను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహావీర్ జయంతి వేడుకలను యావత్ ప్రపంచ వ్యాప్తంగా, ఘనంగా, వైభవంగా ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రజలందరు జరుపుకొని శుభదాయ కమైన రోజు అన్నారు. చారిత్రాత్మకమైనటువంటి వరంగల్ నగరంలోని కాకతీయుల కంటే పూర్వమై ఇక్కడ జైన్లు సంచరించినట్లు ఆనవాళ్ళు



ఇక్కడ ఉన్నాయని, చరిత్రకారులు తెలియజేయడం జరిగిందని వరంగల్ జిల్లాలో అనేక చారిత్రాత్మకమైనటువంటి ప్రదేశాలు ఉన్నప్పటికి సమైఖ్య రాష్ట్రంలో అవి కనుమరుగయ్యాయని, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇంత గొప్ప చరిత్రాత్మకమైనటువంటి ప్రదేశాలు ఉన్నప్పటికి సమైఖ్య రాష్ట్రంలో అవి కనుమరుగయ్యాయని కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇంత గొప్ప చారిత్రాత్మకమైనటువంటి ప్రదేశాలను మన ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గుర్తించి ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ అన్ని చారిత్రాత్మకమైనటువంటి కట్టడాలను ఆలయాలను పెద్ద ఎత్తున పునరుద్ధరించి ప్రపంచ వ్యాప్తంగా తెలిసే విధంగా చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పులి రజినీకాంత్, మహావీర్ సంఘం అధ్యక్షులు ఠాకూర్ కిషన్‌సింగ్, కార్యదర్శి బుచ్చి రాజు, కోశాధికారి ఠాకూర్ నర్సింగ్‌భానుసింగ్, ఆడిటర్ తోట నాగరాజు, డైరెక్టర్ ఉమాశంకర్, మోతిసింగ్, తిరుపతి, నాగరాజు, దేవదాస్, సదానందం తదితరులు పాల్గొన్నారు.




# ప్యాకేజీలు, లీకేజీలు పాలనలో తెలంగాణ

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



ఇటీవల టీఎస్‌పీఎస్సీ, నేడు పదవ తరగతి పేపర్ లీకులు, ప్యాకేజీలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలన కొనసాగుతుందని యూత్ కాంగ్రెస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం పదవ తరగతి పేపర్ లీక్ వ్యవహారంపై హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ఎన్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో డీఈవో ఆఫీసు ముట్టడించిన అనంతరం కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మను యూత్ కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అలువాల కార్తిక్, యూత్ కాంగ్రెస్ వెస్ట్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తోట పవన్, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కాజీపేట అభివృద్ధిపై కేంద్రం నిర్లక్ష్యం

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ




కాజీపేట ప్రాంత అభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ప్రజాపోరు యాత్ర కన్వీనర్ తక్కళ్ళపెల్లి శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో గత నెల 25న బయ్యాంలో చేపట్టిన ప్రజాపోరు యాత్ర కాజీపేటకు చేరుకున్న సందర్భంగా మంగళవారం స్థానిక మీడియా పాయింట్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తర, దక్షిణ భారతదేశానికి వారధిగా ఉన్న కాజీపేటను పాలకులు పట్టించుకోవడం లేదని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలనీ గత నాలుగు దశాబ్దాలుగా సీపీఐ పోరుడుతున్నదని అన్ని రకాల అర్హతలు, అవకాశాలు కాజీపేటకు ఉన్నప్పటికీ పాలకులు వివక్షత వల్లనే కోచ్ ఫ్యాక్టరీ రావడం లేదని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీతో సహా రైల్వే డివిజన్‌గా తీర్చిదిద్దాలని, ఇతర రైల్వే పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తాము మొదటి నుండి పోరాడుతూనే ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి.విజయసారథి, నేదునూరి జ్యోతి, పంజాల రమేష్, కర్రె బిక్షపతి, మేకల రవి, మద్దెల ఎల్లేష్, మాలోతు శంకర్, మునిగాల బిక్షపతి, రాసమల్ల దీనా, కోరపల్లి జ్యోతి, గోకల రాజయ్య, దేవయ్య, రత్నం, లావణ్య, స్వరూప, మేరి, కుమార్, అనిత తదితరులు పాల్గొన్నారు.

# బైండోవర్ ఉల్లంఘనలో నలుగురికి జైలు

పర్వతగిరి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

వర్ధన్నపేట ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పర్వతగిరి మండలానికి చెందిన దొనికెల కిష్టమ్మ నిమ్మ అనసూయ, చీనూరి రజిత, ముంజల పద్మలు గతంలో గుండుంబా నేరానికి పాల్పడి తహసీల్దార్ ముందు బైండోవర్ అయినప్పటికీ, ప్రవర్తన మార్చుకోకుండా మరల గుడుంబా అమ్మకం నేరానికి పాల్పడి బైండోవర్ నియమాలను ఉల్లంఘించినందుకు, పర్వతగిరి తహసీల్దార్ కోమి ఆదేశాల మేరకు ఈ నలుగురిని ఖమ్మం సెంటర్ జైలుకు తరలించామని తెలిపారు. స్టేషన్ పరిధిలో బైండోవర్ అయినవారు నియమాలను ఉల్లంఘిస్తే రెండు లక్షల జరిమానా, జైలు శిక్ష తప్పవని ఎక్సైజ్ సీఐ పవన్ తెలిపారు.




# మంత్రి ఎర్రబెల్లిని కలిసిన ముదిరాజ్ కులస్తులు

రాయపర్తి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



మండలంలోని బురహాన్‌పల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి ముదిరాజ్ కుల దైవం అయిన పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి నిధులు కావాలని అడుగగా మంత్రి ఎర్రబెల్లి వెంటనే 15లక్షల రూపాయల మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూదుల దేవేందర్, ఎంపిటిసి బిజ్జల సంధ్య, సోమయ్య, ముదిరాజ్ నాయకులు జంగిలి బిక్షపతి, జంగిలి అంజయ్య, జంగిలీ నరేష్, దాసరి ఉప్పలయ్య, మహంకాళి ఉప్పలయ్య, అబ్బరబోయిన వెంకన్న, దాసరి కుమార్, అబ్బురబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖి

రాయపర్తి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కరించడం కోసమే విద్యుత్ వినియోగదారుల ముఖాముఖి కార్యక్రమన్ని నిర్వహించనున్నట్లు ఏఈ తరుణ్ తెలిపారు. రేపు అనగా ఏప్రిల్ 6 ఉదయం 10.30 నుండి 1 గంటల వరకు రాయపర్తి విద్యుత్ ఉపకేంద్రంలో నిర్వహించే విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖి కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను వెల్లడించి పరిష్కరించుకోవాలని వారు తెలిపారు.

# పది పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు

పర్వతగిరి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షా కేంద్రాలైన ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో పలువురు అధికారులు కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలకు ఎలాంటి అధికారులైనా సెల్ ఫోన్ తీసుకురావద్దన్నారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు మండల పరిధిలో జిరాక్స్ సెంటర్లను తీయవద్దన్నారు. ఎవరైనను ఆదేశాలను ముల్లంగించినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ అజ్మీర కోమి, పర్వతగిరి పిఎస్ ఎస్ఐ దేవేందర్ పాల్గొన్నారు.



# కాళోజి కళాక్షేత్రం పనుల్లో వేగం పెంచాలి

**- ప్రతి 15 రోజులకోసారి పనుల పురోగతిపై సమీక్ష**

**- నిర్మాణ పనుల్లో అలసత్వం వద్దు**

**- కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

తెలంగాణ ప్రభుత్వం ప్రజాకవి కాళోజీ నారాయణరావు పేరిట నిర్మిస్తున్న కళాక్షేత్రం పనుల్లో పెంచాలని కూడా చర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ అన్నారు. కూడా కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ప్రణాళిక విభాగం, ఇంజనీర్ల విభాగం అధికారులు, కాంట్రక్టర్లతో సమీక్షా సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా కూడా చైర్మన్ మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం నిర్మాణం సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, పనుల పురోగతిపై ప్రతి 15 రోజుల కోసారి సమీక్ష నిర్వహిస్తామని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మాణ పనుల్లో అలసత్వం వహించవద్దని సూచించారు. కవులకు, కళాకారులకు సంస్కృతిక కార్యక్రమాలకు నెలవయ్యే ఈ కేంద్రంలో అన్ని సైకర్యాలు ఉండేలా చూడాలని సూచించారు. కళాక్షేత్రానికి వన్నె తెచ్చేలా అన్ని హంగులతో నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. జిల్లా ప్రజలకు కొంగు బంగారం అవుతున్న భద్రకాళీ అమ్మవారి ఆలయ మాఢ వీధుల నిర్మాణం ప్రతిష్ఠాత్మకమైనదని, ఆ పనులను ప్రణాళిక బద్ధంగా, ఆగమశాస్త్ర ప్రచారం చేపట్టాలని కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ అధికారులకు సూచించారు. ఆలయ ప్రకారం, రాగోపురం, మాఢ వీధుల నిర్మాణాలకు సంబంధించిన అన్ని పనుల ప్రణాళికలను పూర్తి చేసి నిర్మాణ పనులు త్వరితగతిన మొదలు అయ్యేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీవో అజిత్‌రెడ్డి, ఈఈ భీంరావు, సెక్రటరి మురళీధర్‌రావు, డీఈ రంఘునందన్‌రావు, ఏఈలు సిద్దార్థ నాయక్, భరత్, జలాల్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు



నర్సంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. మంగళవారం మాజీ శాసన సభ్యులు ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం. పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బత్తిని రాజేందర్, ఉపాధ్యక్షులుగా వేముల సారంగం, కొలువుల వెంకటేశ్వర్లు, పంబి వంశీకృష్ణ, దూడల సాంబయ్య, కొంకీస మదన్‌కుమార్, జూలపల్లి రాజేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, కార్యదర్శులుగా మోటం రవికుమార్, గొర్రె నవీన్‌కుమార్, దారంగుల కొమురయ్య, చిప్ప నాగ, నాంపల్లి వెంకటేశ్వర్లు, మోతే నరేందర్‌రెడ్డి, సహాయకార్యదర్శిగా చింతల క్రాంతిరెడ్డి, కాటబోయిన స్వామి, ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి మధూకర్, జన్ను మురళి, గట్ల రజినీకాంత్, కార్యవర్గ సభ్యులుగా ఓర్సు వెంకన్న, నెల్లుట్ల శివ, పెరుగు రాంప్రసాద్, పాలాయి కొముంయ్య, ఠాగుర్ రతన్‌సింగ్, ఆలకుంట సాంబయ్య, కొలువుల గోపి, పస్తాం రాము, పస్తాం చుక్కరావు, తండా అశోక్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతిలు పాల్గొన్నారు.




## మున్సిపాలిటీ అధికారులకు దళిత ప్రజాసంఘాల జేఏసీ వినతి



నర్సంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణ దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అధికారులకు మెమోరాండం అందించారు. ఏప్రిల్ ఐదు భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్‌రావ్ జయంతి నర్సంపేట పట్టణంలోని ఎంఆర్వో ఆఫీసు ఎదురుగా ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా ఏప్రిల్ 14 భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి అంబేద్కర్ విగ్రహానికి రంగులు వేసి కార్యక్రమాల నిర్వాహణకు సహకరించాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ దళిత ప్రజా సంఘాల కో కన్వీనర్లు దళితరత్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్, తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి గుంటి వీరప్రకాష్, స్వచ్ఛంద సేవా సంస్థల కోఆర్డినేటర్ కోట డేవిడ్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి తడుగుల విజయ్, జేసీ గౌరవ సలహాదారులు బోయిని నారాయణ, కొమ్ముల నవీన్, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# హనుమాన్ దీక్ష మాలదరణ మహోత్సవ వేడుకలు



నర్సంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

పట్టణంలో మంగళవారం శ్రీదర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణంలో వ్యవస్థాపక చైర్మన్, రాష్ట్ర తొలి ఉత్తమ సేవా అవార్డు గ్రహిత కీ.శే. శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆశీస్సులతో దేవాలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో అభయాంజనేయస్వామి దేవాలయ మండపం యందు ఆంజనేయ స్వామి మూలవిరాజట్‌కి అభిషేకాలు జరుపగా చందనం తమలపాకు అలంకరణతో హనుమాన్ దీక్ష 41 రోజుల మండల దీక్ష మాలదరణ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష పీఠాధిపతులు అఖిల భారత హనుమదీక్ష సేవా సమితి విజయవాడ దుర్గాప్రసాద్‌స్వామాజీ చేతుల మీదుగా భక్తులకి మాలాధరణ చేయగా అంజనేయస్వామి ప్రతిభ భూ విస్తరణలో హిందు సన్ప్రదాయ పద్దతిని పూర్తిగా వివరిస్తూ, హనుమదీక్ష పఠం వ్యవసాపకులు కార్మికవీర ధీనబంధు సద్గురు సయ్యద్ అప్పలస్వామి మహారాజ్‌స్వామి ఏర్పాటు చేసిన దీక్ష వివరణ భక్తులకు వివరిస్తూ పరవశింపజేశారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్ గుప్తా, శ్రీరాంఈశ్వరయ్యగుప్తా, వంగేటి గోవర్ధన్‌గుప్తా, బాల్నె సర్వేషం, శ్రీరాముల శంకరయ్య, వంగేటి గోవర్ధన్‌గుప్తా, చింతల నిరంజన్, చింతల కమలాకర్‌రెడ్డి, పాలకుర్తి శ్రీనివాస్, దొడ్డ రవీందర్‌గుప్తా, అనంతుల రామనారాయణ, దొడ్డ వేణుగుప్తా, బొద్దుల దివాకర్ చిలువేరు వెంకటరాజ్యం, బీరం రవీందర్‌రెడ్డి, దేవాలయ అర్చకులు, గురుస్వాములు, గుమస్తా, భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## అనుమతి లేని నిర్మాణం అక్రమకట్టడంపై ఆగ్రహం

-డాక్టర్‌కు నోటీసులు జారీ చేసిన ఎంపివో



నర్సంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మండలంలోని మహేశ్వరం గ్రామపంచాయతీ శివారు రాములునాయక్ తండా పంచాయతీ పరిధిలో ఓ ప్రైవేటు డాక్టర్ అనుమతి లేకుండా ఫంక్షన్‌హాల్ నిర్మించడంతో పాటు పక్కనే ఎస్సారెస్పీ కాల్వపై అక్రమంగా కట్టడంతో మండల పరిషత్ ఎంపివో సునిల్ రాజ్ ఆ డాక్టర్‌కు నోటీసులు జారీ చేశారు. అనుమతి లేని నిర్మాణంతో పాటు అక్రమంగా కాల్వను ఆక్రమించుకున్నారనే విమర్శలు వచ్చిన నేపథ్యంలో ఎంపివో సునిల్‌కుమార్ పంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌కుమారి మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఇవో మాట్లాడుతూ ఎలాంటి నిర్మాణం చేపట్టినప్పటికి సంబందిత గ్రామపంచాయతీ అనుమతి తీసుకోవాలని తెలిపారు. అనుమతి లేకుండా ఏకంగా ఫంక్షన్‌హాల్ నిర్మించడం సరికాదని అనుమతులు పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలి తప్పా మళ్లి పనులు కొనసాగించకూడదని నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పక్కనే ఉన్న ఎస్సారెస్పీ కాల్వను ఆక్రమించుకొని అక్రమ కట్టడంపై సంబందిత ఎస్సారెస్పీ అధికారులు స్పందిస్తారని తెలిపారు.

## కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుల ఎన్నిక





చెన్నారావుపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

కాంగ్రెస్ మండల కార్యనిర్వాహక అధ్యక్షులుగా అమీనాబాద్ గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్, లింగాపురం గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్‌లు ఎన్నికయ్యారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డిలు ఇరువురికి నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో మండల కార్యనిర్వాహక అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించడం ఎంతో గర్వకారణమన్నారు. ఇందుకు మాజీ ఎమ్మెల్యే మాధవరెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్‌లు, కమిటీ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి తాము కృషి చేస్తామన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని భలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఎలాంటి విభేదాలు ఉన్నా పక్కనపెట్టి సమన్వయంతో సమిష్టిగా ముందుకు వెళుతామన్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అమిరొద్దిన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకి ఓబీసీ ఇంటింటికి బిజెపి పోస్టర్ ఆవిష్కరణ



నర్సంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

బిజెపి ఓబీసీ మోర్చా పల్లె పల్లెకు ఓబీసీ ఇంటింటికి బిజెపి పోస్టర్ కరపత్రాన్ని ఓబీసీ మోర్చ కోఆర్డినేటర్ మంద కార్తిక్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, జిల్లా ఇన్చార్జి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కంది మల్ల మహేష్ పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు. తదనంతరం రేవూరి మాట్లాడుతూ నరేంద్రమోడి ప్రభుత్వం చేపడుతున్న ఓబీసీ పథకాల గురించి పల్లె పల్లెకు తేవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని జాతీయ పార్టీ ఆదేశానుసారం నిర్వహించడం జరగుతుందని నర్సంపేట నియోజజకవర్గంలో 6 నుండి 14 వరకు పల్లె పల్లెకు ఓబీసీ ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్దశించడం జరుగుతుందని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్జార్జి శ్రీనివాస్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కంది మల్ల మహేషన, పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## సీజనల్ వ్యాదులపై జాగ్రత్తలు తీసుకోవాలి

దుగ్గొండి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

ఈ వేసవి కాలంలో సీజనల్ వ్యాదులపై తగు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ వేసవిలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బయటికి వెళ్లే ముందు తలకు తలపాగ పెట్టుకొని వెళ్లాలన్నారు. ఎండా కాలంలో కాటన్ దుస్తూలు వాడాలన్నారు. అలసట వచ్చినప్పుడు పండ్లరసాలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు సిబ్బంది సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. ఎండకు వెళ్లి ఇంటికి వచ్చినప్పుడు చల్లటి పానియాలు త్రాగవద్దన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, హెచ్‌వి మేరి, నరేష్ పాల్గొన్నారు.

# సిద్ధాంతరత్న బిరుదునందుకున్న నిత్యనిర్మనంద యాత్ర యోగశ్వర స్వామి

**ములుగు రూరల్ ప్రభాతవార్త:** మంగళవారం ఒంగోలు జిల్లా సంతపేట సాయిబాబా దేవస్థాన తేజస్వి జ్యోతిష వాస్తు దేవ పరిశోధన కేంద్రం సంస్థ తరపున ఆదివారం 25 సంవత్సరాల పంచాంగ రజితోత్సవ వేడుకలు, ఉగాది పురస్కారములకు బ్రహ్మశ్రీ వేదమూర్తులైన పండిత భాగవతోత్త ములు, జూటూరి భానుమూర్తి శర్మ సిద్ధాంతిచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భాషా పండిత భాగవతోత్తములు 300 మంది వేద పండితులు పంచాంగ కర్తలురాగా ఈ శుభ సందర్భంలో భాగంగా ములుగు జిల్లా, మల్లంపల్లి వాస్తవ్యులైన లక్ష్మీనారాయణ పీఠాధిపతులు శ్రీ మహా విష్ణు జ్యోతిష్య వాస్తు ప్రశ్నాలయం వ్యవస్థాపకులు 401 సంవత్సరాల పంచాంగ కర్త వేద వేదాంగ విద్యలను కాపాడుతూ వైదిక ధర్మములను ఆచరిస్తూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ సనాతన ధర్మములను సంరక్షిస్తూ విశేష కృషి జరిపిన దులకు, వేద ఋషి సిద్ధాంత బ్రహ్మ, కాలగణన నిత్య నిర్మలానంద యాత్ర స్వామి సిద్ధాంతికి సిద్ధాంత రత్న బిరుదు ఇచ్చి, ప్రశంసా పత్రంతోపాటు, ఉగాది పురస్కారం, శాలువాగిప్ప వేదమంత్రాలతో 300 మంది వేద పండితుల సిద్ధాంతుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన పండితుల భాగవతోత్తములకు, నిత్యనిర్మలా నంద యాత్ర యోగేశ్వర స్వామి సిద్ధాంతి వారు ఋగ్వేద మండూక పనస ఆశీర్వచనంతో అనేక మంగళవాశాసనములు అందించినానని నిర్మల ఆనంద సిద్ధాంతి ఒక ప్రకటనలో తెలియజేశారు.



# ములుగు వార్త

## కమలాపురంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మంగపేట ఏప్రిల్4, ప్రభాతవార్త



మంగపేట మండలంలోని కమలాపురంలో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు, జెడ్పీ చైర్మెన్, నియోజక వర్గ ఇంచార్జి కుసుమ జగదీష్ చొరవతో మంజూరు చేయించిన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి విడుదలైన చెక్కులను గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు పచ్చా శేషగిరిరావు, మండల ఇంచార్జి తుమ్మ మల్లారెడ్డి హాజరై కమలాపురం గ్రామానికి చెందిన ముంతాజ్ మహ్మద్ ఇటీవలే అనారోగ్యం బారిన పడటంతో వారికి రూపాయలు 32వేల 5వందలు అందించారు. అదే విధంగా గుడ్డెలుగుల పల్లికి చెందిన పోపూరి చలపతిరావుకి రూపాయలు 35వేలు వీరికి మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి తెలంగాణా రాష్ట్రంలో పేద ప్రజలకు వరమన్నారు. కార్పోరేట్ వైద్యశాలల్లో వైద్యం పొ ంది ఆర్థికంగా అప్పుల పాలైన వారిని ఆదుకునే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన ఈపథకం పేదల అభ్యున్నతికి ఉపయోగపడు తుందన్నారు. ఈకార్యక్రమంలో మంగపేట మండల ఆర్గనైజింగ్ సెక్రేటరీ చల్లగురుగుల తిరుపతి, పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు సత్యనారాయణ, మండల సోషల్ మీడియా ఇంచారి జ గుడివాడ శ్రీహరి, ఉపాధ్యక్షులు ఆకుల ప్రభాకర్, కోశాధికారి పగడాల వెంకటరెడ్డి, యూత్ కమిటీ ఉపాధ్యక్షులు యాసం నరేందర్, తుక్కాని వంశీ, కమిటీ సభ్యులు, ప్రసాద్, శ్రీహరి మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు తుక్కాని భాగ్యమ్మ, ప్రధాన కార్యదర్శి గుగులోతు తిరుపతమ్మ, కోశాధికారి కళ్యాణీ తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు బోనస్ వెంటనే కూలీల ఖాతాలో జమ చేయాలి



**గోవిందరావుపేట, ప్రభాతవార్త**

తునికాకు బోనస్ డబ్బులను వెంటనే కూలీల ఖాతాలలో జమ చేయాలని సీపీఐ(ఎం.ఎల్) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని పసరా ఎఫ్‌డీవో కార్యాలయం ముందు ఆందోళన చేసి ఎఫ్‌డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం తునికాకు కూలీలకు బోనస్ కింద 2016 నుండి 2022 వరకు బోనస్ రూ. 200ల కోట్లు విడుదల ఏసి నెల రోజులు దాటినా నేటికి కూలీల ఖాతాలలో డబ్బులు జమ కాలేదని ఫారెస్టు అధికారులు గ్రామ గ్రామాన తిరిగి ఖాతాలను సేకరించారని, డబ్బులు ఎక్కడ ఆగిపోయాయో కూలీలకు అర్థం కావడం లేదని పేర్కొన్నారు. వెంటనే ఈ సంవత్సరం ఎంత బోనస్ వచ్చిందో పేర్కొంటూ గ్రామ గ్రామాన ప్రచారం చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే కూలీల ఖాతాలలో బోనస్ డబ్బులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ జిల్లా నాయకులు గొంది రాజేష్, సీపీయం మండల నాయకులు గుండు రామస్వామి, సామ చంద్రారెడ్డి, కడారి నాగరాజు, మారబోయిన సారయ్య, అల్లం లక్ష్మీనరసయ్య, చేల ఎర్రక్క, ఆగబోయిన సుమలత, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

## తుమ్మల కుంటలో ఉపాధిహామీ

### పనులను ప్రారంభించిన సర్పంచ్

### ఈజీఎస్ పనులు సద్వినియోగం చేసుకోవాలి



సర్పంచ్ గట్టు కుమార స్వామి

వెంకటాపూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : ఉపాధిహామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీదేవిపేట గ్రామ సర్పంచ్ గట్టు కుమార స్వామి గౌడ్ తెలిపారు. తుమ్మల కుంట లో పంచాయతీ కార్యదర్శి దుర్గ ప్రసాద్ తో కలిసి ఉపాధి హామీ పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేసే కూలీలు ఎండలు ఎక్కువ అవటంతో మంచినీళ్లు, మజ్జిగ సౌకర్యం కల్పించాలని, కొలతల ప్రకారం కూలీ అందజేయాలని ఆయన కోరారు. ఉపాధి పనుల్లో కూలీల హాజరు శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కేతిరి రాధిక, నల్లబెల్లి భాస్కర్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్ కోలుకోవాలని బిఆర్ఎస్ పూజలు

ములుగు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :

ములుగు జడీ ్ప చైర్మన్ కుసుమ జగదీశ్వర్ కోలుకోవాలని గట్టమ్మ దేవాలయం వద్ద బిఆర్ఎస్ నాయకులు మంగళవారం ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు రాసమల్ల సురేందర్, జాకారం సర్పంచ్ దాసరి రమేశ్, వార్డు మెంబర్ సుధామల రవీందర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి డైరెక్టర్ మాడ్డులకు పితృ వియోగం

### అంత్యక్రియలకు హాజరైన డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్, వెంకటాపూర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి

వెంకటాపూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండలంలోని నరా ్స పూర్ గ్రామానికి చెందిన డిసిసిబి డైరెక్టర్, నరా ్స పూర్ పీఏసీఎస్ చైర్మన్ మాడ్గుల రమేష్ తండ్రి మాడ్గుల ఓదెలు మరణించాడు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతుడి స్వగ్రామంలో మంగళవారం జరిగిన అంత్యక్రియల్లో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి, ఎంపీపీ భర్త, బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బుర్ర సమ్మయ్య గౌడ్, రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు కూరేళ్ల రామాచారి, మండల ప్రధాన కార్యదర్శి కావేటి మల్లయ్య, ఎస్సీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు రామిండ్ల రాజేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వాసాల భద్రయ్య, సూత్రాల కరుణాకర్, ఉప సర్పంచ్ జానపట్ల సంపత్, రైతు బంధు మండల కమిటీ సభ్యులు అజ్మీర ప్రమీల శ్రీనివాస్ నాయక్, వార్డు సభ్యులు గాజుల సాంబయ్య, యూత్ నాయకులు భూపెల్లి సంపత్ పార్టీ కార్యకర్తలు గాజుల రాజనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## 10న లక్ష్మీదేవిపేటలో వినియోగదారుల లోకల్ కోర్టు

### వినియోగదారులు వినియోగించుకోవాలి

### టిఎస్ఎన్‌పిడిసిఎల్ చైర్ పర్సన్ పి.సత్యనారాయణ

వెంకటాపూర్, ఏ ప్రిల్ 4, ప్రభాతవార్త :



వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు నిర్వరచినట్లు టిఎస్ఎన్‌పిడిసిఎల్ విద్యుత్ వినియోదారుల ఫోరం చైర్ పర్సన్ పి. సత్యనారాయణ తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు, లో వోల్టేజి హెచ్చు తగ్గులు, డిస్ట్రిబ్యుషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్నా హెచ్చు మొత్తంలో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీసు రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారుల వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు స్వీకరించబడునని ఆయన తెలిపారు. టిఎస్ఎన్‌పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని టెక్నికల్ సభ్యులు కె. తిరుమల్ రావు, ఫైనాన్స్ సభ్యులు ఆర్. చరణ్ దాస్, స్వతంత్ర సభ్యులు ఎన్. నరేందర్‌లు కోరారు.

# పట్టా భూములలో భారీగా ఇసుక మేటలు

## తొలగించాలంటూ రైతుల వినతి

## ఎకో సెన్సిటివ్ జోన్ పేరిట ఫారెస్టు అధికారుల అడ్డంకులు

## హైకోర్టు ఉత్తర్వులు - అమలుకు నోచుకోని వైనం !

## జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని బాధిత రైతులు ఆవేదన



**ఏటూర్‌నాగారం, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం మండలంలోని గోదావరి తీర ప్రాంత పట్టా భూములలో గోదావరి వరదల వల్ల భారీగా ఇసుక మేటలు వేయడంతో తాము తీవ్రంగా నష్టపోయామని, దీంతో ఆర్థికంగా జీవనోపాధి కోల్పోయి గత మూడు సంవత్సరాల నుంచి తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నామని పలువురు రైతులు ఉచిత శ్రీనివాస్, గీకురు లింగయ్య, గీకురు పెద్ద లక్ష్మీ, అలుగు సారయ్య, చిటమట ధనలక్ష్మీ, శ్రీరాముల ఆనందం, బొప్పన శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ, ఎర్రమననేని నాగేశ్వరరావు తదితరులు ఆవేధన వ్యక్తం చేశారు. తాము వ్యవసాయ భూములు కోల్పోయి అవస్థలు పడుతున్నా ప్రభుత్వం కానీ, పాలకులు కానీ పట్టించుకోవడం లేదని, వాపోయారు. భూములలో పేరుకుపోయిన ఇసుక మేటలు తొలగిస్తే మేము పంట సాగు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని ఇసుక ద్వారా ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. పట్టా భూములలో ఇసుక తొలగించేందుకు ప్రభుత్వం అన్ని పరిశీలించిన తరువాత మాకు అనుమతులు ఇచ్చిందని ప్రభుత్వం నుంచి ఇసుక తొలగింపుకు అనుమతులు వచ్చినా ఫారెస్టు అధికారులు ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో ఇసుక తవ్వకాలను అడ్డుకుంటున్నారని అటవీశాఖ అధికారులు అత్యుత్సాహం మాకు శాపంగా మారిందని ఆవేధన వ్యక్తం చేశారు. ఇసుక మేటలు తొలగింపును ఫారెస్టు అధికారలు అడ్డుకోవద్దని పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో హైకోర్టును ఆశ్రయించామని, కోర్టు తీర్పు మాకు అనుకూలంగా వచ్చినా అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దీని వెనుకాల ఆంతర్యమేమిటని ప్రశిస్తున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి మాకు న్యాయం చేయాలని పలువురు రైతులు కోరారు.

# కెసిఆర్ దేశానికి పెట్టుబడి పెట్టేంత డబ్బు ఎక్కడిది

## మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**



తెలంగాణ ఉద్యమ సమయంలో అటుకులే బుక్కినమో అన్నమో తిన్నామో ఉప్పుడు ఉపవాసం ఉన్నాము అని చెప్పుకునే కేసిఆర్‌కు ఈ రోజు దేశానికి రాభోయే 2024 ఎన్నికల్లో మొత్తం ఖర్చు నెనే భరిస్తా అని చెప్పుకునే అంత డబ్బు ఎక్కడి నుండి వచ్చింది అని నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గ హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా మంగళవారం నర్సంపేట మండలం ముగ్ధుంపురం, రాజపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే దొంది మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రాహుల్‌గాంధీ సందేశాన్ని ప్రజలకు చెప్తూ బిజెపి ప్రభుత్వం అవినీతిని ప్రశ్నిస్తే రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని అప్రజాస్వామికంగా రద్దు చేసి కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్న తీరును ప్రజలకు వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం యొక్క చేతగాని పరిపాలన వలన టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ స్కామ్, నిరుద్యోగుల భవిష్యత్ నాశనమయ్యిందని, నిన్నటి ఎసెస్సీ పరీక్ష పూపర్ లీకేజీ వలన విద్యార్థులు నష్టపోతున్నారని మండిపడ్డారు 9 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఆ పార్టీ నాయకులు కేసిఆర్ కుటుంబం లక్షల కోట్లు గడించారని రాభోయే ఎన్నికల్లో ఓటర్లను వేలాది రూపాయలతో కొనుగోలు చేస్తామని ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు గమనించాలని వారు పంచబోయే డబ్బు పేద ప్రజలదని ప్రజలపై వేసిన లక్షల రూపాయల అప్పుదని టిఆర్ఎస్ నాయకులు రాభోయే ఎన్నికల్లో పంచే డబ్బును ప్రజలు తీసుకొని తగిన గుణపాఠం టిఆర్ఎస్ పార్టీకి ఈ ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని ప్రజలను కోరారు. రాభోయేది కాంగ్రెస్ ప్రభుత్వామేనని ప్రజలు ఆదును కోసం చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.500లకే గ్యాస్ సిలెండర్, ఒకేసారి రైతు రుణమాఫీ రూ.2లక్షలు, రైతుబంధు ఎకరాకు రూ.15వేల వరకు పెంపు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, భూమి లేని ఉపాధి హామి కూలీలకు ఏడాదికి రూ.12వేలు, వైద్యం కోసం కుటుంబానికి సంవత్సరానికి ఉచితంగా ఐదు లక్షలు, ఆసరా పింఛన్లు ప్రతి అర్హులైన వారందకి పింఛన్లు ఇంట్లో ఇద్దరు వృద్దులు ఉంటే 5000, ప్రతి వికలాంగులకు 4000 రూపాయలు. ఉపాధిహామి పథకంలో పని దినాలు కుటుంబానికి 300 రోజులు, రోజు వేతనం 250 తగ్గకుండా ఇవ్వడం జరుగుందన్నారు. రాజపల్లి గ్రామంలో యాత్రలో మైనార్టీకి సంబందించి షబ్బీర్‌అలీ, అన్వర్, భాష వీరితో పాటు 20 కుటుంబాలు నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట మండల పార్టీ అద్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, సర్పంచ్ తప్పెట రమేష్, గ్రామ ఎంపిటిసి చీకటి స్వరూప ఓదెల్, ముదిరాజ్ సంఘం పెద్దమనిషి కోళ్ల భాస్కర్, పిఎసిఎస్ డైరెక్టర్ గోపినాయక్, రాజపల్లె గ్రామ పార్టీ అధ్యక్షులు పొన్నం సంతోష్, ఓబీసీ సెల్ నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శి గూళ్ల ప్రదీప్‌కుమార్, కత్తి కిరణ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, తప్పెల అఖిల్, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు అనబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# స్పృహ కోల్పోయిన వారిని ఆదుకోండిలా

## మండల వైద్యాధికారి హర్షిణి ప్రియా

**కమలాపూర్, ప్రభాత వార్త, ఏప్రిల్ 3.**

ప్రమాదవశాస్తూ ఎవరైనా స్పృహ కోల్పోయిన వారిని ఆసుపత్రికి పంపించే వరకు ఛాతి పై చేతితో నులుముతుండాలని మండల వైద్యాధికారి హర్షిణి ప్రియా వివరించారు. వమలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వివిధ శాఖల అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందస్సు కు కమలాపూర్ సిఐ సంజీవ్ ముఖ్య అతిధిగా పాల్గొని పలు సలహాలా, సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ డిపార్ట్మెంట్ సిబ్బంది, పంచామతి రాజ్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, ఐసి డి ఎస్ సిబ్బంది, ఐకేపీ కార్యకర్తలు, డాక్టర్ హర్షిణిప్రియ తో పాటు డాక్టర్ పద్మశ్రీలు శిక్షణ ఇచ్చారు.



# వేసవికాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి

## వడదెబ్బకు గురైతే దగ్గరలోని సబ్‌సెంటర్‌కు వెళ్ళాలి

## ఐటిడిఏ డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో క్రాంతికుమార్

**తాడ్వాయి, ప్రభాతవార్త :**

ఏజెన్సీ ప్రాంతంలో ఎండల తీవ్రత బాగా పెరిగినందున వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఐటిడిఏ డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో క్రాంతికుమార్ సూచించారు. అదేవిధంగా వడదెబ్బకు గురికాకుండా తెల్లని దుస్తులను ధరించాలన్నారు. వైద్యుల సలహాలు, సూచనలు పాటించినట్లు అయితే అనారోగ్యానికి గురికాకుండా ఉంటారని తెలిపారు. ఎండలో తిరగకుండా నీడ పట్ల ఉండాలని సూచించారు. అత్యవసర పనులు అయితేనే బయటకు వెళ్ళాలని అన్నారు. ఈ వడదెబ్బ తగిలినట్లు అయితే దగ్గరలోని సబ్ సెంటర్‌కు వెళ్ళి చికిత్స చేయించుకోవాలని అన్నారు. సలహాలు, సూచనలు పాటించినట్లు అయితే చాలా మటుకు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.



# మానవత్వం చాటిన డిఎం అండ్ హెచ్‌ఓ

## గాయపడిన వ్యక్తిని తనకారులో వైద్యశాలకు తరలింపు

## తానే స్వయంగా చికిత్స అందించిన వైనం



**ఏటూర్‌నాగారం,ఏప్రిల్ 04, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని 163 జాతీయ రహదారిపై ద్విచక్రవాహనం ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. ఈ సంఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా, ఈ ప్రమాదం జరిగిన కొద్ది సేపటికే అటువైపుగా వస్తున్న డిఎంఅండ్ హెచ్‌ఓ డా. అప్పయ్య నూగూరు వెంకటాపూర్‌లో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ముగించుకొని వస్తుండగా, ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని చూసి వెంటనే తన కారులో మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలకు తరలించి తానే స్వయంగా వైద్య చికిత్స అందించి మానవత్వం చాటుకున్నారు. దీంతో పలువురు డీఎం అండ్ హెచ్‌ఓకు అభినందనలు తెలిపారు.

# ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన డిఎంహెచ్‌ఓ



**గూడూరు, ఏ ప్రిల్ 4, ప్రభాతవార్త**

మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సితో పాటు తీగలవేణి పిహెచ్‌సి పరిధిలోని గుండెంగ సబ్‌సెంటర్‌ను జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అయోధ్యాపురం పిహెచ్‌సి ప్రాంగణంలో నిర్వహిస్తున న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ప్రతి మంగళవారం ఆరోగ్యమహిళ కార్యక్రమంలో భాగంగా ఈ పిహెచ్‌సిలో మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్య సేవలందిస్తారు. కాగా సంబంధిత వివరాలను డిఎంహెచ్‌ఓ ఆసుపత్రి వైద్యాధికారిణి ద్వారా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి సంబంధించిన మరిన్ని సూచనలు చేసారు. రిజిష్టర్ల నిర్వహణను పరిశీలించి వైద్యాధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని కోరారు. అదే విధంగా గుండెంగ సబ్‌సెంటర్ పరిధిలోని కొనసాగుతున్న కంటివెలుగు శిబిరాన్ని సందర్శించిన డిఎంహెచ్‌ఓ నిర్ధేశించిన టార్గెట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. శిబిరానికి హాజరైన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయాలన్నారు. డిఎంహెచ్‌ఓ వెంట డిప్యూటి డిఎంహెచ్‌ఓ అంబరీష, ఎంపిడిఓ రోజారాణి, ఎస్‌యుఓ శ్రీనివాసరావు ఉన్నారు.

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**ఖమ్మం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**

పదవ తరగతి పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పదవ తరగతి పరీక్షా సెంటర్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదేవిధంగా అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, స్నేహలత మొగిలి, శిక్షణా కలెక్టర్ రాధికా గుప్తా, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా విద్యాశాఖాధికారి, అసిస్టెంట్ కమీషనర్‌లు పలు సెంటర్లలో తనిఖీలు నిర్వహించారు. సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష 103 సెంటర్లలో నిర్వహించగా, ఈ పరీక్షకు 16,860 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 16,803 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. జిల్లావ్యాప్తంగా 57 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక నిర్మల్ హృదయ్ హైస్కూల్, ఎన్నెస్పీ కాలనీ ప్రభుత్వ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి పరీక్షల నిర్వహణకు కల్పించిన మౌళిక వసతులను పరిశీలించారు. మాస్ కాపీయింగ్ జరగకుండా పర్యవేక్షించాలని, ఇన్విజిలెటర్స్‌ను ఆదేశించారు. పరీక్షా హాల్లో నిరంతరం విద్యుత్ సూపరింటెండెంట్‌లను అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి వేసవి దృష్ట్యా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, సిట్టింగ్ స్క్వాడ్ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి తప్పిదాలు జరుగకుండా చూడలని అధికారులకు సూచించారు.

# చెక్కుల పంపిణీ, చిన్నారులను అభినందించిన ఎమ్మెల్యే నన్నపునేని

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
38వ డివిజన్‌కు చెందిన లబ్ధిదారులకు 5,99,580 రూపాయల విలువగల 5 కళ్యాణలక్ష్మి, రెండు సీఎం సహాయనిధి చెక్కులను మంగళవారం శివనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి వరంలా మారిందని అలాగే కళ్యాణలక్ష్మితో కేసీఆర్ పేదింటికి మేనమామగా మారి ఆడబిడ్డల కుటుంబాలకు అప్పుల భారం పడోద్దనే మానవతా దృక్పథంతో బిఆర్ఎస్ ప్రభుత్వం కళ్యాణలోక్ష్మ పథకం ఇస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం గోవాలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన వరంగల్ మట్టెవాడకు చెందిన కాసాని శ్రీ చరణ్ గోశికుండ ఓంకార్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను మర్యాదపూర్వకంగా కలవగా ఎమ్మెల్యే వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ నుండి ప్రాతినిధ్యం వహిస్తూ మరిన్ని పతకాలు తీసుకొచ్చి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, తోట హరీష్, కాసాని రవీందర్, కరాటే మాస్టర్ రవి, కార్పొరేటర్ ఉమా దామోదర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త





# వరంగల్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన తూర్పు ఎమ్మెల్యే



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
ఇటీవలే వరంగల్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ప్రావీణ్యను మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురించి చర్చించడం జరిగింది.

# కంటి వెలుగును ప్రారంభించిన కార్పొరేటర్

## సిఐకి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలలో ఒకటైన కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటిలోకి కంటి వెలుగులను అందిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం గడువును పెంచి కొనసాగిస్తున్నది. ఇందులో భాగంగా వరంగల్ నగరంలోని 24వ డివిజన్‌లో ఎల్లంబజార్ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఆకుతోట తేజస్విని శరీష్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య నిపుణులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొనగా వారికి కార్పొరేటర్ చేతుల మీదుగా ఉచితంగా కంటి అద్దాలు అందజేస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ స్థానికులు విజ్ఞప్తి చేశారు. అనంతరం కార్పొరేటర్ ఆకుతోట తేజస్విని, శిరీష్, ఇటీవల స్థానిక మట్టెవాడ పోలీస్ స్టేషన్ సీఐగా ఎన్.వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈకే మృదుల, పీఎంవో మేఘన, సాయి, డీఈవో స్వాతి, సూపర్వైజర్ మసూద్‌అలీ, ఏఎన్ఎం శోభ, సీకేఎం సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, డివిజన్ అధ్యక్షులు పందికొండ శివరాజ్, ముఖ్య నాయకులు, దాచెపల్లి సీతారాం, ఎండి. రబ్బాని, చాగంటి కిరణ్, మదన్, వెంకన్న, బల్దియా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి రామయ్య సేవలో కేరళ ఐజీ లక్ష్మణ్‌నాయక్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని మంగళవారం కేరళ ఐజీ లక్ష్మణ్‌నాయక్ దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా లక్ష్మన్‌నాయక్ శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు మాట్లాడుతూ .. గత నెల 31న జరిగిన భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి వారి పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకంలో వినియోగంచే అతి విలువైన అత్యంత ప్రాధానమైన త్రివేండ్రంలోని అనంతపద్మనాభస్వామి ఆలయం వద్ద గల శ్రీరామ పుష్కరిణి జలాన్ని సేకరించడానికి దక్షిణ వైపుకు వెళ్ళిన భద్రాద్రి అర్చకులకు పుష్కరిని జలాన్ని సేకరించడానికి సహకరించడంలో లక్ష్మణ్ నాయక్ ప్రధాన పాత్ర పోషించారని అన్నారు.

# ధరణి పోర్టల్ వెంటనే రద్దు చేయాలి

## రైతులకు రుణమాఫీ వెంటనే రద్దు చేయాలి... ములుగు ఎమ్మెల్యే సీతక్క

గోవిందరావుపేట ప్రభాతవార్త:
రైతన్నకి శాపంగా మారిన ధరణి పోర్టల్‌ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మంగళవారం మండలంలోని పసర గ్రామంలో కిసాన్ కాంగ్రెస్ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడుతూ.. భూమి మోకాపై ఒక రైతు ఉంటే పట్టా మరో పేరు మీద ఉందని, రైతుబంధు ఇంకో రైతుకు పడుతుందని, ఇలాంటి సంఘటనలుగా ఉన్నాయని, వీటికి కారణమైన రైతుబంధును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాలుగా రుణమాఫీకి ఎదురుచూస్తున్న రైతాంగానికి వెంటనే రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సున్నం పెడుతూ రైతులను దగా చేస్తున్నదని వాపోయారు. రైతే దేశానికి వెన్నుముక అని, రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తాం అని, రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయల ఋణమాఫీ చేస్తా అని, రైతులకు శాశ్వత పట్టాలు అందిస్తా అని, వర్షాల వలన దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇస్తా అని, 2018లో రెండో సారి గద్దెనెక్కిన కేసీఆర్ ఇప్పటివరకు ఋణమాఫీ చేయకుండా, పట్టాలు అందించకుండా, నష్టపరిహారం ఇవ్వకుండా నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నాడని అన్నారు. పంట పెట్టుబడికై రైతు బంధు పథకాన్ని అమలు చేసి వందల, వేల ఎకరాల భూస్వాములను పెంచిపోషిస్తూ చిన్న సన్నకారు రైతులను దగా చేస్తూ కౌలు రైతులను మోసం చేస్తూ, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, పంటకు కనీస గిట్టుబాటు ధర కల్పించకుండా రైతు శ్రమకు గౌరవం లేకుండా చేస్తున్నాడని, పంట కొనుగోలు సమయంలో కోత విధిస్తున్న మిల్లర్లకు కొమ్ము కాస్తూ రైతు శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. రైతే రాజు అంటూ రైతును నట్టేట ముంచుతున్నాడని అన్నారు. ఇదివరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉచిత విద్యుత్, ఏకకాలంలో పంట ఋణమాఫీ, పంటకు కనీస మద్దతు ధర, సాగు చేసుకునే రైతులకు పహనీలు, వర్షాలు వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం, సబ్సిడీ విత్తనాలు, సబ్సిడీ ఎరువులు, కొత్త పంట రుణాలు, భూసార పరీక్షలు, భూ సంస్కరణల చట్టం లాంటి పథకాలు తీసుకువచ్చి రైతును రాజు చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే అందరి బ్రతుకులు మారుతాయని అనుకుంటే పరిస్థితి ఇంకా దిగజారిపోతోంది అని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి మన గోదావరి జలాలను మేడిపెల్లి, మెడగడ్డలోని వారి స్వంత భూములకు తరలిస్తూ మనకు కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కలిగిన ఫలితం శూన్యం అని అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ లాంటి పథకాలతో రాష్ట్ర ఆదాయాన్ని దోచుకుతింటూ కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారని అన్నారు. ఇప్పటికి అయిన రైతులకు వెంటనే ఉచిత విద్యుత్, ఋణమాఫీ, పంట నష్టపరిహారం, భూ నిర్వాసితులకు నష్టపరిహారం, పంటలకు కనీస మద్దతు కల్పించి గిట్టుబాటు ధరను కల్పించాలని, సాగు భూములకు పోడు భూములకు శాశ్వత పట్టాలు అందించాలని, ధరణి పోర్టల్ వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2 లక్షల ఋణమాఫీ, ధరణి పోర్టల్ రద్దు, ఇందిరమ్మ ఇండ్లు, జాబ్ కార్డు ఉన్నవారికి రూ.12వేలు, రైతు బంధు రూ.15వేలు, కౌలు రైతుకు కూడా రైతు బంధు కల్పిస్తాం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, పోడు భూములకు, సాగు భూములకు శాశ్వత పట్టాలు అందిస్తాం, రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తాం అని రైతుల కొరకు పోరాడే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పటేల్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, సహకార సంఘు అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల అధ్యక్షులు ఎండి.చాంద్‌పాషా, జాలపు అనంతరెడ్డి, ఎండి.ఆఫ్సర్ పాషా, కృష్ణారెడ్డి, కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి వల్లేపల్లి శివయ్య, కిసాన్ సెల్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనేటి శ్యామ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సూడి సత్తిరెడ్డి, వాకిటి రామకృష్ణారెడ్డి, కాసిడి శ్రీనివాస్‌రెడ్డి, చౌలం వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్లు బండి శ్రీనివాస్, ఆకుతోట చంద్రమౌళి, జిల్లా నాయకులు అర్రేమ్ లచ్చు పటేల్, మాజీ మండల అధ్యక్షులు కాడబోయిన రవి, సూదిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, భూక్య సారయ్య, చింత క్రాంతి, ఎంపీటీసీలు చాపల ఉమాదేవి నరేందర్‌రెడ్డి, గుండోబోయిన నాగలక్ష్మి అనిల్‌యాదవ్, గోపిదాసు ఏడుకొండలు, పస్రా సర్పంచ్ ముద్దబోయిన రాము, ఉపసర్పంచ్ బద్దం లింగారెడ్డి, సనప సమ్మయ్య, కట్ల జనార్ధన్‌రెడ్డి, రేగా కళ్యాణి తదితర నాయకులు పాల్గొన్నారు.





జనగామ వార్త

# రాష్ట్ర ప్రజల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

**– ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలో శివునిపల్లి గ్రామంలోని సిరిపురం గార్డెన్‌లో సముద్రాల క్లస్టర్ 1 ఇన్‌చార్జి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే రాజయ్య, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి ఎమ్మెల్సీ కోటిరెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలతో బీఆర్‌ఎస్‌పార్టీ కుటుంబ సభ్యులతో మమేకమయ్యేందుకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందనానరు. పార్టీ ఆత్మీయ సమావేశానికి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రేమపూర్వకంగా ఆహ్వానించడం జరిగిందని కానీ వారు కేసీఆర్ ఆదేశానుసారం వారికి ఇచ్చిన బాధ్యతలను నల్గొండ జిల్లా ఇన్‌చార్జిగా నిర్వర్తించడంతో వారు రాలేకపోతున్నానని వారి వ్యక్తిగత సహాయకుని ద్వారా తెలియచేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ



కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పాఈర్ట బలోపేతానికి కృషిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజలనుంచి ఆత్మీయ సమ్మేళనాలను వస్తున్న స్పందననుచూసి ప్రతిపక్షాలకు పాలుపోవడం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో బారాస ప్రభంజనానికి బీజేపీ, కాంగ్రెస్ కొట్టుకపోయే పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, నియోజకవర్గ మండల నాయకులు,

# పరీక్షా పేపర్ లీకేజీల రాష్ట్రంగా తెలంగాణ



**కొడకండ్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలో బీజేపీ మండలశాఖ అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ ఆధ్వర్యంలో మండల ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జనగామ జిల్లా ఇన్‌చార్జి పానుగంటి పాపారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీఎస్‌పీఎస్‌సీ నుంచి మొదలుపెడితే పదవ తరగతి పరీక్షల వరకు పేపర్లు లీకేజీ కావడం దురదృష్టకరమని అన్నారు. ఈ పేపర్ లీకేజీలకునైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ తక్షణమే రాజీనామా చేయాలని వారుడిమాండ్‌చేశారు. నిరుద్యోగుల పక్షాన విద్యార్థుల పక్షాన బీజేపీ అండగా ఉంటుందన్నారు. నిరుద్యోగులకు తక్షణమే నిరుద్యోగ భృతి 3016అందించి రద్దయిన పరీక్షల అభ్యర్థులకు తక్షణ ఆర్థికసాయంగా లక్షరూపాయలు అందించాలని వారు డిమాండ్‌చేశారు. 2023 ఎన్నికల్లో పాలకుర్తి గడ్డమీద బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి సౌదరమేష్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దగాని సోమయ్య, రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, సుంకనేని కోటేశ్వర్, దొంగరి మహేందర్, దుబ్బ రాజశేఖర్, సోమన్న, శ్రీనివాస్, రాజు, రామారావు, రాములు, ఆంజనేయులు, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

## సభ ప్రాంగణాన్ని సందర్శించిన జడ్పీచైర్మన్



**చిల్పూర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**

మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో ఈనెల 6న జరగబోయే చిల్పూర్ మండల బీఆర్‌ఎస్‌పార్టీ ఆత్మీయ సమ్మేళన సభ ప్రాంగణాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి జనగామ జడ్పీచైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు అధికసంఖ్యలో అన్ని గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులు, సర్పంచ్‌లు, వార్డుసభ్యులు తరలిరావలని కోరారు. కార్యక్రమంలో గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, పార్టీ కోఆర్డినేటర్ మనోజ్‌రెడ్డి, మండల అధ్యక్షులు భూక్య రమేష్‌నాయక్, లింగారెడ్డి, రంగు హరీష్, రాజన్‌బాబు, వెంకట్‌స్వామి, హరిబాబు, పార్టీనాయకులు పాల్గొన్నారు.

## గాలి వానకు కూలిన కోళ్ల షెడ్

**– రెండువేల కోళ్లు మృతి.. షెడ్డులోఉన్న వ్యక్తికి తీవ్రగాయాలు**



**రఘునాథపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**

తీవ్రమైన ఈదురుగాలులు రావడంతోకోళ్ల షెడ్డు కూలి షెడ్డులో ఉన్న రెండువేల కోళ్లు మృతిచెందిన సంఘటన రఘునాథపల్లి మండలంలోని గబ్బెట గ్రామంలో మంగళవారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం మండలంలోని గబ్బెట గ్రామానికిచెందిన జెట్టబోయిన యాకస్వామి గత సంవత్సరం క్రితం 5వేల కెపాసిటి గల కోళ్లషెడ్డును నిర్మించి కోళ్లఫారం నిర్వహిస్తున్నాడు. మంగళవారంసాయంత్రం ఆకస్మికంగా వీచిన ఈదురుగాలులు వానకు షెడ్డు ఒక్కసారిగా కూలిపోవడంతో అందులో ఉన్న రెండువేల కోళ్లు మృతిచెందాయి. షెడ్డులో పనిచేస్తున్న కార్మికుడు కత్తుల కొమురయ్య తలకు తీవ్రగాయాలు అయ్యాయి. కొమురయ్యనుచికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. గాలివానకు నేలమట్టమైన షెడ్డు, మృతిచెందిన కోళ్ల విలువ సుమారు 30లక్షల వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## పరీక్షా కేంద్రాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ కమిషనర్ కరుణ హైదరాబాద్‌నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, డీసీపీలతో వీడియోకాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసి సిబ్బందిని కూడా మొబైల్ పోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, స్మార్ట్‌వాచ్‌లు, ఇతర వస్తువులను అనుమతించవద్దని తెలిపారు. పరీక్షల అనంతరం జవాబుపత్రాలను తరలించే క్రమంలో పూర్తిజాగ్రత్తలు వహించాలని, పోస్టాఫీస్ సిబ్బంది సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్లు, విద్యాశాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆమె తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలోపకడ్బందీగా పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని, పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బంది మొబైల్‌ఫోన్స్, స్మార్ట్‌వాచ్ ఇతర పరికరాలు తీసుకరాకూడదని తెలిపారు. వైద్యసిబ్బంది ఆశ, ఏఎన్‌ఎం, ఇతర సిబ్బంది ఎవరైనా సరే పరీక్షా కేంద్రాలలో విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠినచర్యలు తీసుకోబడునని ఆయన అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీసీపీ సీతారాం, డీఈవో కె.రాము, ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ వేణుమాధవ్, ఆర్డీవోసిహెచ్.మధుమోహన్, డీపీవో వసంత,జిల్లా వైద్యాధికారి రవీందర్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ రజిత, పోస్టాఫీస్ సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే అరూరి జన్మదిన వేడుకలు

**జఫర్‌గడ్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**

వర్ధన్నపేట ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్‌జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్‌జన్మదిన వేడుకలు తన సొంత ఊరిలో ప్రజలు, టీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రమేష్ జన్మదినం సందర్భంగా ఉప్పుగల్‌లో తన తల్లిగారిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం గ్రామస్తులతోకలిసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈసందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే రమేష్‌కు శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గాదెపాక సువర్ణ, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగును వినియోగించుకోవాలి

**పాలకుర్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని తీగారం గ్రామంలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 19వ తేదీన లాంఛనంగా ప్రారంభించిన ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్నదని, జూన్ వరకు నిర్వహించే రెండవ విడత కంటివెలుగులో అందరూ పరీక్షలు చేయించుకోవాలని ఆయన అన్నారు. ప్రజలందరు ఈకార్యక్రమంలో సర్పంచ్ పోగు రాజేశ్వరి శ్రీనివాస్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్, సొసైటీ మాజీ డైరెక్టర్ కటారి పాపారావు, వైద్య అధికారులు ఏఎన్‌ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల పాలిటి దేవుడు సీఎం కేసీఆర్

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :
సీఎం కేసీఆర్ గిరిజనుల పాలిట దేవుడని ఎస్టీసెల్ రాష్ట్ర నాయకుడు బానోతు రాజేష్‌నాయక్ అన్నారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేష్‌నాయక్ మాటాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం స్టేషన ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో రెండు కోట్ల నిధులతో ఏర్పాటు చేయనున్న బంజారభవన్ నిర్మాణ ప్రొసిడింగ్ పేపర్లను చూపిస్తూ హర్షం వ్యక్తంచేశారు. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కృషివల్లే బంజార భవన్‌కు నిధులు మంజూరు అయ్యాయని అందుకు నియోజకవర్గంలోని గిరిజనులు కడియంకు రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో రఘునాథపల్లి వైస్ ఎంపీపీ బిక్కునాయక్, సర్పంచ్‌లు రూప్లనాయక్, భూక్యరాజు, లక్ష్మీరాగూర్, రవినాయక్, నర్సింహా, ఎంపీటీసీ దేవేందర్, సోనియా, మాలోతు శంకర్‌నాయక్, హన్మంత్‌నాయక్ పాల్గొన్నారు.



## పరీక్ష పేపర్ల లీకేజీకి నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మదగ్ధం



పాలకుర్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :
పదవ తరగతి పేపర్‌లీకేజీ, టీఎస్‌పీఎస్‌సీ పేపర్ల లీకేజీకి నిరసనగా బీజేపీ మండలశాఖ అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్‌ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనంచేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు పెద్దగోని సోమయ్య, రామ్మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరిమహేందర్, రాజశేఖర్, శ్రీమన్, చిలువేరు కృష్ణమూర్తి, రమేష్, నవీన్, మారం రవికుమార్, నిరంజన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు దుంపల సంపత్, రామారావు, హరికృష్ణ, మహేష్, రాణాప్రతాప్ పాల్గొన్నారు.

## శ్రీ హిమాచల లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకున్న జిల్లా అడిషనల్ కలెక్టర్



మంగపేట రూరల్ ప్రభాతవార్త:
మంగళవారం రోజున ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్‌డిఓ రమాదేవి, డిపీఓ వెంకయ్య, మల్లూరు శ్రీ హిమాచల లక్ష్మినంసింహ స్వామివారిని దర్శించుకుని గుడి విశిష్టతను పూజరుల ద్వారా తెలుసుకున్నారు. మల్లూరు లక్ష్మినరసింహ స్వామి గుడికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి ఎండోమెంట్ అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల స్పెషల్ ఆఫీసర్ తూల రవి, తహసిల్దార్ ఏంపెల్లి శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ కర్నాటి శ్రీధర్, ఎంపీఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు అండగా సిఐటియు వెన్నంటి ఉంటుంది



ముస్తాబాద్, ప్రభాతవార్త :
ముస్తాబాద్ మండల కేంద్రంలో హమాలీ కార్మికులతో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని 57 సంవత్సరాలు నిండిన హమాలీ కార్మికునికి పెన్షన్ 5000 రూపాయలు చెల్లించాలని హమాలీ కూలీ రేటు 55 రూపాయలుగా నిర్ణయించి ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో రైతుల వద్ద తీసుకోవాల్సిన హమాలీ చార్జీలను కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వమే చెల్లించిందని ఇప్పుడు ప్రభుత్వం చెల్లించకపోవడం వల్ల రైతులకు హమాలీలకు మధ్య ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రభుత్వం గమనించి రైతులకు హమాలీలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తీర్చే వరకు హమాలీలకు సిఐటియు కార్మిక విభాగం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిట్ల రంగయ్య, కుర్ర రాకేష్, హమాలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తయిన పల్లె దవాఖానాలు

– విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణం కోసం ఎదురుచూపు




చందుర్తి, ప్రభాతవార్త :
గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్మించిన పల్లె దవాఖానాలు అందుబాటులోకి రానున్నాయి. జాతీయ వైద్య మిషన్ పథకంలో భాగంగా చందుర్తి మండలంలో మూడపల్లి, మర్రిగడ్డ గ్రామంలో 16 లక్షల రూపాయలతో పల్లె దవాఖానాలు నిర్మించారు. ఒక్కొక్క దవాఖాన నిర్మాణానికి 16 లక్షల రూపాయలు సరిపోకపోవడంతో మరో నాలుగు లక్షల రూపాయలను అదనంగా మంజూరు చేశారు. ఈ ఆసుపత్రుల్లో విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణం ఇతర చిన్న చిన్న పనులు నిలిచిపోయాయి. డబ్బులు సరిపోకపోవడంతో చిన్న చిన్న పనులు ఆగిపోయినట్లు తెలిసింది. ఈ విషయమైన పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లను ప్రభాతవార్త వివరణ కోరగా దవాఖానాల్లో చిన్న చిన్న పనులు చేయవలసిందని 15 రోజుల్లో పనులు పూర్తిచేసి అప్పగిస్తామన్నారు.

# పాలకుర్తి వార్త

## సేవాలాల్ గుడి నిర్మాణానికి నిధుల మంజూరుపట్ల హర్షం



పాలకుర్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :
పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్మించతలపెట్టిన సద్గురు సేవాలాల్ మహారాజ్ మిరమయ్యాడి మందిరం బంజారా కమ్యునిటీహాల్‌కొరకు ప్రభుత్వం రూ.4కోట్లు మంజూరు చేసి ప్రొసిడీంగ్స్ ఇచ్చినందుకు హర్షం వ్యక్తంచేశారు. సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో సీఎం కేసీఆర్, మంత్రులు దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గుడి నిర్మాణ కమిటీ అధ్యక్షుడు డా.రవిరాథోడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు డి.బాలునాయక్ లావుడియా, శాంతి, మహేందర్, వాలునాయక్, ఎంపీటీసీ బి.చత్రునాయక్, నిర్మాణ కమిటీ బాధ్యులు లావుడియా దేవానాయక్, ధరావత్ యాకూబ్ మంగ్యానాయక్, సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా మహావీర్ జయంతి వేడుకలు



జఫర్‌గడ్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :
మండలకేంద్రంలో మహావీర్ జయంతి వేడుకలనుగ్రామ సర్పంచ్ బల్లెపు నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహావీర్ జయంతిని పురస్కరించుకుని జఫర్‌గడ్ మండలకేంద్రంలో గల ఖమ్మం దర్వాజలో ఉన్నటువంటి మహావీర్ విగ్రహానికి పూలమాలవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్కెట్‌కమిటీ చైర్మన్ గుజ్జరిరాజు మాట్లాడుతూ ఎంతో పురాతనం గల జఫర్గడ్ ప్రాంతాన్ని ప్రభుత్వం గుర్తించి నిధులు కేటాయించడం జరిగిందని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో అభివృద్ధి పరుస్తామన్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మండల ప్రజాప్రతినిదులు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## ఇందిర తనయుడి జన్మదిన వేడుకలు



స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :
టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర తనయుడు ఇమ్మానియేల్‌రాజు జన్మదిన వేడుకలను డివిజన్‌కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు కేక్ కట్‌చేసి ఇమ్మానియేల్‌రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలోమండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కోరుకొప్పుల మహేందర్, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల నాయకులుమార్క శ్రీనివాస్‌గౌడ్, సింగపురం నాగయ్య, వెంకటయ్య, ఐలపాకశ్రీనివాస్, మారపాక వసంత్, సింగపురం రాజు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణపై గ్రామసభ

మల్హర్‌రావు, ఏప్రిల్ 4, (ప్రభాతవార్త)

మండలకేంద్రమైన తాడిచర్లలో కాపురం ఓసిపీ బ్లాక్-1 ఉపరితలంలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ పునరావాస స్థలానికి సేకరించేందుకు ఇచ్చిన ప్రతిమినరీ నోటిఫికేషన్‌కు సంబంధించిన 7.26ఎకరాల భూమికి సంబంధించిన రైతులు, అలాగే కాపురం అబాధి భూములకు సంబంధించిన రైతులతో మంగళవారం భూపాలపల్లి ఆర్డీఓ కె.శ్రీనివాస్, తాసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్ సరితలు గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి నోటిఫికేషన్ జాబితాను చదివి వినిపించారు. ఇందుకు ఆర్అండ్ఆర్ సైట్ కోసం తమ భూములను తమకు సేకరించడమే కాకుండా నోటిఫికేషన్ వేయడం సరికాదన్నారు. తమ ప్రాణాలు పోయిన తమ భూములు ఆర్అండ్ఆర్ పునరావాస స్థలానికి ఇవ్వబోమని రైతులు తూండ్ల రాజయ్య, తూండ్ల సమ్మయ్య, తూండ్ల తిరుపతి, రాగం రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లను సేకరించి పరిహారం అందించాలని, మానేరు బ్రిడ్జి నుంచి తాడిచర్ల ఊర చెరువు వరకు వెంటనే తారు రోడ్డు వేయాలని, దుమ్ముతో ఇబ్బందులకు గురవుతున్నట్లుగా పలువురు గ్రామస్థులు, మహిళలు వాపోయారు. డేంజర్ జోన్ ఇండ్ల సేకరణ. రోడ్డుకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని నిర్వాసితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఆర్డీఓ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జెన్‌కో అధికారులు, సర్పంచ్ సత్యనారాయణ, నిర్వాసితులు తాండ్ర మార్కు, సత్తయ్య, పోచయ్య, రమేష్, వార్డు సభ్యుడు బండి స్వామి, గ్రామస్థులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం

భూపాలపల్లి, ఏప్రిల్04, (ప్రభాతవార్త)



భూపాలపల్లి నియోజక వర్గ కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణం కోసం 2 కోట్లు మంజూరు చేయించిన ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి చిత్ర పటానికి మంగళవారం అంబేద్కర్ సెంటర్‌లో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ సంతోష్‌నాయక్ మాట్లాడుతూ బంజారాల కోసం భూపాలపల్లి నియోజక వర్గంలో భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసేందుకు సీఎం కేసీఆర్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌ను ఒప్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బానోతు రాజునాయక్, నాయకులు జుమ్మునాయక్, బిక్యానాయక్, సంగావత్ రాజేందర్, భాస్కర్‌నాయక్, మహేశ్వర్‌నాయక్, లావుడియా బద్రు, బాపుసింగ్‌నాయక్, చందన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలి

**- దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



ఆత్మీయ సమ్మేళనాలలో పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తతో పాటు పార్టీ నుంచి లబ్ది పొందిన వారందరు పాల్గొనే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గంలో కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటులో భాగంగా ప్రతి డివిజన్లో ఒక పండుగ వాతావరణంలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. కార్యకర్తల కష్ట సుఖాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలపై సుధీర్ఘ చర్చ ఆత్మీయ సమ్మేళనాలతో జరుగుతుందని అదేవిధంగా పార్టీ లోటు పాట్లు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా సమ్మేళనాలు నిర్వహించాలని ఎప్పటికప్పుడు నియోజకవర్గ పార్టీ కార్యక్రమాలపై రాష్ట్ర నాయకత్వం సమీక్ష నిర్వహిస్తున్నారని తెలిపారు.

# న్యాయవాదుల సంఘం బాధ్యతల స్వీకరణ

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 4:

జిల్లాలో అతి పెద్దదైన కొత్తగూడెం న్యాయవాద సంఘం అధ్యక్షుడిగా రమేష్‌కుమార్ మక్కడ్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కోర్టు ఆవరణలోని లైబ్రరీ హాల్‌లో ఆయనతో పాటు నూతన కార్యవర్గం ఈ బాధ్యతలు చేపట్టింది. ఉపాధ్యక్షుడిగా దుంద్ర రమేష్, ప్రధాన కార్యదర్శిగా రావిలాల రామారావు, సంయుక్త కార్యదర్శిగా కాసాని రమేష్, కోశాధికారిగా సంతోష్‌లాల్ సాహు, క్రీడా కార్యదర్శిగా పిట్టల రామారావు, గ్రంథాలయ కార్యదర్శిగా యాసా యుగంధర్, మహిళా ప్రతినిధిగా మనోరమలు బాధ్యతలు చేపట్టారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన వారికి సీనియర్ న్యాయవాది వట్టికొండ సురేష్‌బాబు చేతుల మీదుగా ఎన్నికల అధికారి పలివెల సాంబశివరావు ధృవీకరణ పత్రాలను అందించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారిని పాత కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్ మక్కడ్ మాట్లాడుతూ... న్యాయవాదుల సంక్షేమానికి అన్ని విధాలుగా అహర్నిశలు శక్తివంచన లేకుండా పనిచేస్తానని, తమ కార్యవర్గ సభ్యులు అందరికీ అన్ని వేళల్లో అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. న్యాయవాదులకు హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నించి గృహ సమస్య పరిష్కారానికి, న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు వచ్చే విధంగా పనిచేసానతనని అన్నారు. అనుబ్రోలు రాంప్రసాదరావు, భాగం మాధవరావు, మునిగడప వెంకన్న, సాధిక్‌పాషా, ఆర్తీ మకనకట్, శ్రీధర్, సునంద, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ విద్యార్థులు బస్ సౌకర్యం కల్పించాలి

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 4 - (ప్రభాతవార్త):

పదవ తరగతి పరీక్షలు రాస్తున్న ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు వెంటనే బస్ సౌకర్యం కల్పించాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్‌పాషా కోరారు. మంగళవారం ఆయన కలెక్టర్‌కు ఒక ప్రకటనలో విన్నవించారు. జిల్లాలోని పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 56 మంది విద్యార్థులు, బూర్గంపాడు మండలం ఉప్పుసాక కేంద్రంలో 10వ తరగతి పరీక్షలు రాస్తున్నారని, బస్సు సౌకర్యం లేకపోవడంతో నడిచి వెళ్తున్నారని, వెంటనే వారికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అదే విధంగా యానంబైలు పాఠశాలలో 18 మంది విద్యార్థులు 3 కిలో మీటర్లు దూరంగా ఉన్న కిన్నెరసాని ప్రభుత్వ పాఠశాల పరీక్షా కేంద్రానికి వెళ్లి మండుటెండలో వస్తున్నారని, వారందరి కోసం వెంటనే బస్సును ఏర్పాటు చేయాలన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

మంచుపల్లి, ఏప్రిల్ 4 - (ప్రభాతవార్త):




అధికారుల ఆదేశాల మేరకు భానుడి ప్రతాపానికి ప్రజలు, పాదచారులు, వాహనదారులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు మండలంలోని రామాంజనేయకాలనీ పంచాయతీ ప్రధాన కూడలిలో సర్పంచ్ సరితజ్ఞానమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండలో ప్రయాణం చేసి అలసిపోయి వస్తున్న ప్రయాణికులకు, ప్రజలకు ఈ చలివేంద్రం ద్వారా వారి దాహాన్ని తీర్చడంలో చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎంపీపీ గంటి సత్యనారాయణ, ఎంపీటీసీ ముక్తి సరస్వతి, వార్డు మెంబర్ శ్రీలత, నరసబాయ్, ఆటో యూనియన్ సభ్యులు, పాల్గొన్నారు.

# పస్కా పండుగ ఘనంగా ఏర్పాటు చేసిన పాస్టర్ రామారావు

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 4 - (ప్రభాతవార్త):

ఇల్లెందు మండలంలోని ముకుందాపురం గ్రామ పంచాయతీలో క్రిస్టియన్స్ మతస్తులు ఘనంగా పస్కా పండుగ జరుపుకుంటున్నారు. ఈ పండుగ ఉద్దేశాన్ని ప్రశంసిస్తూ రామారావు పాస్టర్ తన సందేశాన్ని భక్తులకు తెలియజేస్తున్నారు. చెడుమార్గాన్ని అనుసరించి దేవుని మార్గంలోని నడవాలని అదే ధర్మమని తెలియజేశారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలకు వస్త్రాల పంపిణీ చేస్తూ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్, రామారావు, జపానియా, ఉష, యశ్వంత్‌లు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు పోరాట కార్యక్రమాలు

భూపాలపల్లిరూరల్, ఏప్రిల్04, (ప్రభాతవార్త)



ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు పోరాట కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ నోముల శ్రీనివాస్, గాజుల బిక్షపతి వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం పట్టణ కన్వీనర్ దోర్నాల రాజేందర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ కోసం అనేక పోరాట ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 100 రోజులలో అధికారంలోకి వచ్చిన అనంతరం ఎస్సీ వర్గీకరణ చేపడతామని, పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెడతామని హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయలేదని అన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చని బీజేపీ ప్రభుత్వాను గద్దె దించటం కోసం ఈనెల 7న తిరుపతిలో జాతీయ కార్యవర్గ సమావేశాలను నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశాలకు జిల్లా నుండి అధికంగా మాదిగలు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు అంతడుపుల సురేష్, మంద తిరుపతి, వనపాకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సూపరెండెంట్‌కు సన్మానం

భూపాలపల్లి, ఏప్రిల్04, (ప్రభాతవార్త)

భూపాలపల్లి పట్టణంలోని 100 పడకల ఆసుపత్రి సూపరెండెంట్ జీడి తిరుపతిని ఎంఆర్‌పిఎస్ టిఎస్ నాయకులు మంగళవారం శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేణుకుంట్ల మహేష్, పుల్ల సతీష్, దుర్గం బిక్షపతి, మడిపెల్లి సుమన్, పసుల కుమార్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ కాలనీలపై వివక్షత వీడాలి



మరిపెడ, ఏప్రిల్4, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కాలనీ పట్ల గత 20ఏళ్లగా కొనసాగుతున్న వివక్షతను విడాలని, కాలనీ అభివృద్ధిపై నిధులు కేటాయించాలని కాలనీవాసులు కరీంబీ, జ్యోతి, కస్తూరి, పద్మ, అక్బర్, నాగరాజు, నాగులమీరా, మదార్, నరసింహ, సాలిక్, శ్రీను, ప్రసన్న, కృష్ణ, రియాజ్ తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని మైనార్టీకాలనీలో స్థానిక ప్రజలు సమస్యలను వివరిస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతు ఆందోళన చెపట్టారు. మైనార్టీ కాలని ఏర్పడిన నాటి నుండి ఎలాంటి మౌళికవసతుల కల్పనకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ స్థాయి నుండి మున్సిపాలిటీ స్థాయి వరకు పెరిగినా ఎలాంటి అభివృద్ధి పనులు జరుగలేదని, ఇంటిపన్ను, నల్లాపన్నుల ధరలు మాత్రం పెరిగాయన్నారు. పక్కనే ఉన్న బొత్తాలతండాలో వేగవంతంగా అభివృద్ధి చేసుకుంటున్నారని, పట్టణకేంద్రంలో ఉన్న మైనార్టీ కాలనీపై వివక్ష ఎందుకు చూపుతున్నారని మున్సిపల్ అధికారులను వారు ప్రశ్నించారు. మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేస్తున్నామని చెబుతున్న అధికారులు ఒక్కరోజు కూడా తమ కాలనీవైపు చూడలేదని ఆరోపించారు. తమను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని కాలనీవైపు కన్నెత్తికూడా చూడలేదన్నారు. ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన మున్సిపల్ బడ్జెట్లో తమ కాలనీ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని వారు కోరారు. ఆందోళన విషయాన్ని తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ బోడ రాందాస్ అక్కడకు చేరుకొని కాలనీవాసులను శాంతింపజేశారు. ఇటీవల రూ.20కోట్ల బడ్జెట్తో ప్రతిపాదనలు సేకరిస్తున్నారని, కాలనీకోసం నిధులు కేటాయించేవిధంగా మున్సిపల్శాఖతో చర్చిస్తామని హామి ఇచ్చారు.

# గ్రామాలు సంపూర్ణ అభివృద్ధికి ప్రత్యేక దృష్టిపెట్టాలి



మహబూబాబాద్, ఏప్రిల్04, ప్రభాతవార్త

గ్రామాలు సంపూర్ణ అభివృద్ధి చెందానికి సర్పంచ్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టిపెట్టాలని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. మంగళవారం మండలంలోని గిరిపురం రైతువేదికలో స్వచ్ఛభారతమిషన్, గ్రామీణఫెస్-2 కార్యక్రమంపై మూడురోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా ఎంపిపి హాజరై మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్లు మండలంలోని గ్రామాలలో ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతిగ్రామంలో మరుగుదొడ్లను నిర్మించి వాటిని వినియోగించేలా అవగాహన కల్పించి బహిరంగ మలవిసర్జనరహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. తడి,పొడి చెత్తను వేరుచేసి రోజువారిగా సేకరించి సెగ్రిగేషన్ షెడ్కు తరలించాలని, గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ధన్సింగ్, మండల ఇంచార్జ్ సుధాకర్, ఎంపివో పూర్ణచందర్రెడ్డి, ఎపివో మంగమ్మ, వివిధ గ్రామాల సర్పంచ్లు, కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పది ప్రశ్నపత్రం లీకేజిపై సమగ్రవిచారణ చేయాలి

మహబూబాబాద్, ఏప్రిల్04, ప్రభాతవార్త

ఇటీవల ప్రారంభమైన పదోవతరగతి పరీక్షల్లో మొదటిరోజే ప్రశ్నపత్రం లీక్ అయిందని సమగ్రవిచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు జిల్లా ప్రధానకార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. మంగళవారం సంఘం సమావేశంలో మాట్లాడుతూ.. పరీక్ష ప్రారంభమైన మూడు నిమిషాలకే పరీక్ష పత్రం లీక్ కావడం అత్యంత శోచనీయం అన్నారు. ఒవైపు నిరుద్యోగులు కోచింగ్ సెంటర్లలో వేలు ఖర్చుచేసి పరీక్షకు సన్నదమవుతుంటే ప్రభుత్వ అసమర్ధ పాలన వల్ల పరీక్షల పత్రాలు లీక్ అవుతున్నాయని ధ్వజమెత్తారు. విద్యావ్యవస్థను కేసిఆర్ ప్రభుత్వం భ్రష్టుపట్టించిందని అందులో భాగంగానే ఇలాంటి ఘనటలు పునరావృతం అవుతున్నాయన్నారు. పేపర్ లీకేజి ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూక్య సతీష్, ప్రశాంత్, నవీన్, హరికృష్ణ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోరుయాత్ర ముగింపును జయప్రదం చేయండి


కురవి, ఏప్రిల్04, ప్రభాతవార్త



ప్రజాకార్మిక వ్యతిరేక పాలన చేస్తున్న బిజెపీ ప్రభుత్వంపై పోరాటంలో భాగంగా సిపిఐ ప్రజా పోరుయాత్ర నిర్వహిస్తుందని ముగింపుసభకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి నల్లు సుధాకర్రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చి 9సంవత్సరాలు అవుతున్నా తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గత 12రోజులుగా ఉమ్మడివరంగల్ జిల్లాలో ప్రజాపోరుయాత్ర జరుగుతుందని నేడు హన్మకొండలో ముగింపు సభకు సిపిఐ జాతీయ ప్రధానకార్యదర్శి డి.రాజా హాజరవనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండలకార్యదర్శి కరణం రాజన్న, పొగుల శ్రీనివాస్, తురక రమేష్, కొలగాని శ్రీనివాస్, గిరి తదితరులు ఉన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్గా బెల్లయ్యనాయక్

మహబూబాబాద్, ఏప్రిల్04, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో 2023-24 సంవత్సరంలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో పార్టీ సంస్థాగత నిర్మాణం చేయుటకు ఆదివాసి గిరిజన జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ బెల్లయ్యనాయక్ను నియమించినట్లు భారత కాంగ్రెస్ ఆదివాసి గిరిజన చైర్మన్ శివాజీరావ్ మోఘే తెలిపారు. ఈ సందర్భంగా బెల్లయ్యనాయక్ మాట్లాడుతూ.. తెలంగాణలో అణగారిన వర్గాల వారి సమస్యలను గుర్తించి కాంగ్రెస్పార్టీ అధికారంలోకి రాగానే దళిత గిరిజనులకు జరుగబోయే మేలు తెలియజేసి పార్టీని బలోపేతం చేయడంలో తనవంతు కృషిచేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



కురవి, ఏప్రిల్04, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో విబేదాలు తొలగించేందుకు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం జరుగుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో నేడు ఏర్పాటు చేసే ఆత్మీయ సమ్మేళన నిర్వహణ పనులను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి గ్రామం నుండి వేలాదిగా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ నాయకులు సమన్వయకర్తలుగా పనిచేసి పార్టీలో సోదరబావం పెంపొందేవిధంగా చూడాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ బజ్జూరి పిచ్చిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు తోట లాలయ్య, సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్, మాజీ ఆలయచైర్మన్ రాజునాయక్, బేడద వీరన్న, బండారి రమేష్, బొక్క వీరన్న, ఉపేందర్, వీరభద్రం తదితరులు ఉన్నారు.

## స్వప్నలోక్ బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



మహబూబాబాద్, ఏప్రిల్04, ప్రభాతవార్త

ఇటీవల హైద్రాబాద్లోని స్వప్నలోక్ కాంప్లెక్స్లో జరిగిన అగ్నిప్రమాదంలో మరణించిన వారికి తెలంగాణ ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించింది. మహబూబాబాద్ నియోజకవర్గంలోని కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన అమరాజు ప్రశాంత్ స్వప్నలోక్ అగ్నిప్రమాదంలో మృతిచెందగా అతని తల్లిదండ్రులు అమరాజు జనార్ధన్,ఉపేంద్రలకు మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్నాయక్ క్యాంపు కార్యాలయంలో రూ.5లక్షల చెక్కును అందజేశారు. మృతుల కుటుంబాలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

మరిపెడ, ఏప్రిల్4, ప్రభాతవార్త



విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మరిపెడ ఎస్సై పవన్కుమార్ అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పెద్దబోయిన వీరబాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్టెస్ట్లో గ్లోబల్ స్కూల్ విద్యార్థి జాయిద్ అసిన్కు మొదటిబహుమతి రాగా ఆయన చేతుల మీదుగా అందజేశారు. వీరబాబు మాట్లాడుతూ.. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ప్రణాళికబద్ధంగా చదివి ముందుకెళ్లాలన్నారు. పరీక్షల్లో భయంవీడి సమయస్పూర్తితో ప్రశాంతమైన వాతవారణంలో పరీక్షలు వ్రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలునాయక్, ప్రిన్సిపల్ బెన్ని, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతిని జరుపుకోవాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఏప్రిల్04, ప్రభాతవార్త

మహనీయుల జయంతి ఉత్సవాలను వాడవాడన జరుపుకోవాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోత్ కిషన్నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. నేడు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్రాం, ఏప్రిల్11న మహాత్మ జ్యోతిబాపులే, 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను వాడవాడల ఘనంగా నిర్వహించాలన్నారు. వారు కలలు కన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిల్ల పీరయ్య, ఆయా సంఘాల నాయకులు దుడ్డెల రామ్మూర్తి, బోడ రమేష్, పొలెపాక వెంకన్న, బెజ్జం ఐలేష్, బానోత్ భాస్కర్, ధరావత్ శ్రీను, రఘు, గోపి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బాబు జగ్జీవన్రాం జయంతి

మహబూబాబాద్, ఏప్రిల్04, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్రాం జయంతిని ఏప్రిల్ 5న ఉదయం 10గంటలకు పత్తిపాక రోడ్లోని ఐ.ఎం.ఏ హాల్లో జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి అధికారి సన్యాసయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దళిత,గిరిజన సంఘాల నాయకులు, విద్యావంతులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు సాయికిరణ్కు ఆహ్వానం

మహబూబాబాద్, ఏప్రిల్04, ప్రభాతవార్త



ఈనెల 9,10వ తేదీలలో తిరుపతిలో జరిగే ప్రపంచ సాహితి బ్రహ్మోత్సవాలకు మహబూబాబాద్ జిల్లాకు చెందిన యువకవి కానుకుర్తి సాయికిరణ్కు ఆహ్వానం అందినట్లు ఆయన తెలిపారు. తిరుపతిలో 48గంటలపాటు నిర్వహించే వరల్డ్ రికార్డ్ ప్రపంచ తెలుగు సాహితి బ్రహ్మోత్సవాల ఆహ్వానం అందడం సంతోషంగా ఉందని బ్రహ్మోత్సవాలలో కవిత పఠనం చేసి తన ప్రతిభను నిరూపించుకుంటానని, తనను ప్రోత్సహించే ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సాయికిరణ్ పేర్కొన్నారు.

# పేద రైతులను ఆదుకోవడమే గోశాల లక్ష్యం : మహేష్ అగర్వాల్

నెల్లికుదురు(ఇనుగుర్తి), ఏప్రిల్ 4, ప్రభాతవార్త



దేశానికి వెన్నెముకైన రైతాంగాన్ని ఆదుకోవడానికి పేదరైతులకు ఉచితంగా లేగదూడెలను పంపిణీ చేస్తూ,పేద రైతులను ఆదుకోవడమే గోశాల లక్ష్యమని తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ అన్నారు. మండలంలోని ఇనుగుర్తి శివారు తారాసింగ్ తండాలో మహాలక్ష్మి గోశాల ఆధ్వర్యంలో మంగళవారం 10మంది రైతులకు లేగ దూడెలను ఉచితంగా పంపిణీ మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేడు రైతులు పంటల్లో వాడే రసాయనాలతో భూసారం తీవ్రంగా దెబ్బతినడంతో రసాయనాలతో పండించిన పంటలను మనం తీసుకోవడం ద్వార అనేక రకాలైన వ్యాధులు రావడానికి కారణమౌతున్నాయన్నారు.దీనికితోడు రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి పెరిగి తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేయబడు తున్నారన్నారు.అందుకే రైతులకు లేగదూడలను పంపిణీ చేయడంతో రైతులకు వాటినుండి వచ్చే మూత్రము,పేడ,గడ్డివంటి వాటితో సేంద్రియ ఎరువు తయారై,ఈ ఎరువును వాడుకోవడం వలన రైతులకు రసాయన ఎరువుల వినియోగం తగ్గి,రైతులు ఆర్థికంగా బలపడాలన్నదే మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరిండెంట్ దుర్గం రోజ, గ్రామ సర్పంచ్ శంకర్‌నాయక్, గోశాల ప్రతినిధులు తిరుపతిరెడ్డి, రమేష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త



ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ సట్ల నాగలక్ష్మి తెలిపారు. మంగళవారం మండలంలోని చర్లపాలెం గ్రామపంచాయతీ వద్ద చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని పాదాచారులకు, వాహనదారులకు దాహార్తిని తీర్చేందుకై కెఎస్ఎస్ స్వచ్ఛందసంస్థ సహకారంతో దాత పల్లెసుమన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ధర్మారపు కిరణ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు సింగారపు భూలక్ష్మి, పంచాయతీ సెక్రటరీ అశోక్, సిబ్బంది వెంకన్న, శ్రీనివాస్, స్వప్న, అజీమ్, కెఎస్ఎస్ అధ్యక్షుడు హనుమాండ్ల కృష్ణ, గ్రామపార్టీ కార్యదర్శి సముద్రాల చెన్నమల్లు తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ లీకేజితో కట్టుదిట్టమైన బందోబస్తు

దంతాలపల్లి, ఏప్రిల్ 04, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఇటీవల వరుస పేపర్ లీకేజితో పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. దీనిలో బాగంగా మంగళవారం మండలకేంద్రంలో 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలోకి వచ్చే అధికారులు సైతం సెల్‌ఫోన్‌లు తీసుకరాకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రం చుట్టూ 144సెక్షన్ అమల్లో ఉంటుందని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వీఓఏల నిరవధిక సమ్మె నోటీసు

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలో పనిచేస్తున్న ఐకెపి వీఓఏలు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఏపీఎం భద్రయ్యకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఐకెపి వీఓఏల (సీఐటియూ) సంఘం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈనెల 3వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఆన్‌లైన్ పనులను నిలిపివేస్తామని ఈనెల 17వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయనున్నట్లు తెలిపారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు గోరంట్ల విజయ్‌కుమార్, వీఓఏలు ముంజం కేశవ్, పొట్టే విలాస్, శ్యాంసుందర్, సంతోష్, సుజాత ఉన్నారు.

## పన్నులు సకాలంలో చెల్లించాలి

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త

ఇంటిపన్నులు, నల్లాపన్నులు, ట్రేడ్‌లైసెన్స్ ఫీజులను సకాలంలో చెల్లించి మున్సిపాలిటి అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమీషనర్ సింగారపు కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశానుసారం 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆస్తిపన్ను చెల్లించేవారికి 5శాతం రాయితీ కల్పించడం జరుగుతుందన్నారు. గత ఆర్థికసంవత్సరం పన్ను బకాయి ఉన్న ఇంటి యజమానులు మార్చి31 వరకు ఇంటి పన్ను పూర్తిగా చెల్లించి ప్రస్తుత ఆర్థికసంవత్సరానికి ఆస్తిపన్నులో ఐదుశాతం రాయితీ పొందాలని సూచించారు. తొర్రూరు పట్టణ ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పట్టణాభివృద్ధికి సహకరించాలని అన్నారు.

## మహిళలు వృత్తినైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త




మహిళలు వివిధ రంగాల్లో వృత్తినైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని నాబార్డ్ ఏజీఎం ఎల్.చంద్రశేఖర్, జెడ్పిఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. మంగళవారం సొసైటి ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ ఇండివిజువల్ ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలోని బ్యాంగిల్ డిజైన్‌పై మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి వారు మాట్లాడుతూ.. టైలరింగ్, కుట్టుమిషన్, బ్యాంగిల్ డిజైన్ వంటి నైపుణ్యాలు నేర్చుకుంటే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు, యువకులు, నిరుద్యోగులకు నాబార్డ్ సంస్థ ద్వారా శిక్షణ అందించి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాయి స్వచ్ఛంద సంస్థ సీఈవో వెంకన్న, డిసిసిబి, యూనియన్ బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

## గిరి పుత్రిక... తొలి వైద్య సేవ

వీర్లపల్లి, ప్రభాతవార్త:



మక్కువతో డాక్టర్ చదివింది మారుమూల అటవీప్రాంతానికి చెందిన గిరిజన బిడ్డ. అనుకున్న లక్ష్యాన్ని చేరి మొదటి రోజు స్వంత ఊరికి సేవ చేసింది. వీర్లపల్లి మండలం బాబాయి చెరువు తండాకు చెందిన ధర్‌సింగ్, కైక దంపతులు కుమార్తె సంధ్యారాణి మంగళవారం కంటి వెలుగు శిబిరానికి హాజరయ్యారు. గంభీరావుపేట పోస్టింగ్ కాగ ట్రైనింగ్‌లో భాగంగా స్వంత ఊరికి వచ్చారు. కంటి వెలుగు శిబిరంలో తొలి రోజు విధులు నిర్వర్తించారు. సంధ్యారాణిని గ్రామస్తులు శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వెంకటేష్, ఏఎన్ఎం కీర్తి, నాయకులు రాములు, ప్రకాష్, గజన్‌లాల్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజునాయక్ పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అద్దంకి జన్మధిన వేడుక : మాలమహానాడు

నెల్లికుదురు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



మాలమహానాడు సంఘం ఆధ్వర్యంలో జాతీయ మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ అద్దంకి దయాకర్ జన్మధిన వేడుకను పురష్కరించుకుని మంగళవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో జన్మధిన కేక్‌ను కట్‌చేసి, మిఠాయిల పంపిణీని చేసినట్లు జాతీయ మాలమహానాడు జిల్లా కార్యదర్శి దాసరి యాకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు పత్తి దర్గయ్య,మండల ఉపాధ్యక్షులు మయ్య రాంబాబు, అద్దెంకి యువసేన మండల అధ్యక్షులు బానాల సంజీవ, గ్రామశాఖ అధ్యక్షులు భూర్గుల రజిని కుమార్, మండల నాయకులు గార రామచంద్రు, గార రమేష్, గార అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త



మండలంలోని వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. వి.సౌమ్య ప్రధానోపాధ్యాయురాలిగా వ్యవహరించింది. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్పంచ్ శీలం లింగన్నగౌడ్ సొంత ఖర్చులతో జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం స్వాతి, ఎస్.ఎం.సి చైర్మన్ బి.కవిత, వైస్‌చైర్మన్ జి.శ్రీనివాసచారి, ఉపాధ్యాయులు హరిక, సుమలత, అంగన్వాడీ ఇన్‌స్ట్రక్టర్ మనోధర తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :



జిల్లా ఉపాధి కల్పన శాఖ వారి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన జిల్లా ఆశ్రమ పాఠశాల ఆసిఫాబాద్ యందు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ తెలిపారు. ఈ జాబ్ మేళాలో 40కు పైగా ప్రైవేటు కంపెనీలలో 3500 వరకు ఖాళీలకు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. దానికి సంబంధించిన పోస్టర్‌ని కలెక్టర్ హేమంత్ బోర్కడే సహదేవరావు, అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి సురేష్‌కుమార్, అదనపు ఎస్పి అచ్చేశ్వర్‌రావు, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వర్, జిల్లా విద్యాధికారి అశోక్, జిల్లా టూరిజయం అధికారి రామకృష్ణ, ఎంజిఎన్ఎఫ్ రాహుల్ పవార్ పాల్గొన్నారు.

# బొద్దుగొండలో 'బలగం' సినిమా ప్రదర్శన

గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

ఒక కుటుంబంలో, గ్రామంలో ఎలాంటి గొడవలు లేకుండా కలిసిమెలిసి ఉంటేనే జీవితాలు ఆనందమయంగా ఉంటయానే ఇతివృత్తంతో సందేశాత్మంగా చిత్రీకరించిన బలగం సినిమా తెలంగాణ ప్రాంతంలో రిలీజైనప్పటి నుండి ప్రజలు బ్రహ్మరథం పడుతున్న విశయం తెలిసిందే. మహబూబాబాద్ జిల్లాలో ఏకంగా ఎమ్మెల్యే చొరవతో మండలాల వారీగా సినిమా థియేటర్‌కు పంపించి ఈ సినిమాను చూపించిన విశయం కూడా తెలిసిందే. ఓ గ్రామంలో ఈ సినిమా ప్రదర్శన అనంతరం ఓ కుటుంబానికి చెందిన అన్నదమ్ముల మధ్య ఉన్న గొడవలను మానుకొని ఒక్కటైన విశయం సోషల్‌మీడియాలో చెక్కర్లు కూడా కొట్టింది. కాగా ఈ సినిమాను తమ గ్రామంలో కూడా ప్రదర్శించాలన్న ఆలోచనకు వచ్చిన మండలంలోని బొద్దుగొండ సర్పంచ్ ముక్కా లక్ష్మణ్‌రావు అనుకున్నదే తడవుగా దానిని ఆచరణలో పెట్టాడు. ఈమేరకు మంగళవారం రాత్రి గ్రామ సెంటర్‌లో పెద్ద ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు చేయించి సినిమా ప్రదర్శనకు చర్యలు చేపట్టారు. గ్రామస్తులంతా అక్కడికి



చేరుకొని సినిమాను చూసారు. గ్రామీణ నేపథ్యంతో మంచి ఇతివృత్తం ఉన్న సినిమా అందరికీ స్ఫూర్తిని ఇస్తుందన్న ఆలోచనతో గ్రామంలో ఈ సినిమా ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ లక్ష్మణ్‌రావు అన్నారు. తన స్వంత ఖర్చుతో సర్పంచ్ ఈ సినిమా ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయం.

## 40 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

### వ్యాన్ సీజ్-కేసు నమోదు



గూడూరు, ఏ ప్రిల్ 4, ప్రభాతవార్త

గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పెనుగొండ శివారులో మంగళవారం గుడుంబా దాడులు నిర్వహించినట్లు సిఐ భిక్షపతి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ దాడుల్లో నల్లబెల్లం, గుడుంబా తరలిస్తున్న ఒక వాహనాన్ని పట్టుకోవడం జరిగిందన్నారు. ఇందులో 80 బస్తాల (40 క్వింటాళ్లు) నల్లబెల్లం, 4 బస్తాల పటిక, 50 లీటర్ల గుడుంబాను తరలిస్తుండగా వాటిని స్వాధీనం చేసుకొని గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. గ్రామంలో సోదాలు జరిపి 400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. బెల్లం రావాణాకు భాధ్యులైన కొమ్ముగూడెంకు చెందిన భూక్య బావుసింగ్, నల్లగొండ జిల్లా ఎర్రగండ్లపల్లె గ్రామానికి చెందిన కొండ్రెడ్డి అంజయ్య, హైదరాబాద్‌కు చెందిన వ్యాన్ డ్రైవర్, క్లీనర్లు ఎండి సుల్తాన్, ఎండి మునీర్‌లపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో గూడూరు ఎక్సైజ్ ఎస్ఐ జయశ్రీ, హెచ్‌సి బుచ్చయ్యతో పాటు సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణపై అవగాహన




గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు పూర్తి స్థాయిలో భాగస్వాములు కావాలని, తల్లిదం డ్రులకు, గ్రామస్తులకు అవగాహన కలిగించాలని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెలూ ్యషన్ ప్రతినిధులు కోరారు. గూడూరులోని బాలికల ఉన్నత పాఠశాలలో వీరి ఆధ్వర్యంలో మంగళవారం యంగ్ అర్త్ లీడర్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి తెలియజేసారు. నేల, పర్యావరణ పరిరక్షణ ద్వారా భవిశ్యత్ తరాలకు మంచిరోజులు ఇవ్వాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు తెలిపారు. ఈ కార ్యక్రమంలో కౌన్సిల్ ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గూడూరులో అద్దంకి దయాకర్ జన్మదిన వేడుక



గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మాల మహానాడు వ్యవస్థాపక, జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలను మండల మాలమహానాడు ఆధ్వర్యంలో మంగళవారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. దయాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాలల సమస్యలపై అనునిత్యం పోరాడే దయాకర్ మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో టిఎంఎం మండల అధ్యక్షుడు చీదురు హరీష్‌తో పాటు జిల్లా, మండల నాయకులు చీదురు వెంకన్న, బెజ్జం రమేష్, వగ్గుల విజయ్, సదువాల వీరస్వామి, సింగుడాల వీరస్వామి, చీదురు అనిల్, ఇతర కుల సంఘాల నాయకులు శ్రీనివాస్, అయిలయ్య, వెంకన్న, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు చేరిన చేపల చెరువు పంచాయతీ

### - వివాదానిన పరిష్కరించిన ఎస్ఐ రమేష్

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం లింగంపేట–కట్టలింగంపేట గ్రామాల మధ్య చేపల చెరువు వివాదం గత మూడు రోజుల నుండి కొనసాగుతుండగా ఈ వివాదం చందుర్తి పోలీస్ స్టేషన్‌కు చేరింది. స్థానిక ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ఇరువర్గాలను పిలిపించి వివాదాన్ని పరిష్కరించారు. కట్టలింగంపేట గురునాథం చెరువులో కట్టలింగంపేట గ్రామానికి చెందిన గంగ పుత్రులు సోమవారం చేపలు పడుతుండగా లింగంపేట గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు ఈ చెరువులో తమ వాటా ఉందంటూ వాగ్వివాదానికి దిగారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. దీంతో కట్టలింగంపేట గంగపుత్రులు చందుర్తి పోలీస్ స్టేషన్‌కు చేరుకొని లింగంపేట ముదిరాజ్ కుల సంఘం సభ్యులపై ఫిర్యాదు చేయగా ఎస్ఐ రమేష్ మంగళవారం ఇరువర్గాలను పిలిపించి వారి వద్ద ఉన్న కాగితాలను పరిశీలించి ఈ చెరువు కట్టలింగంపేట గంగపుత్రులకు హక్కు ఉందని తేల్చి చెప్పారు. అనవసరంగా వివాదంలోకి వెళ్ళవద్దని ఇరువర్గాలకు తెలిపారు. దీంతో వివాదం సద్దుమణిగింది.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మండలంలోని మట్టెవాడ గ్రామానికి చెందిన ఎండి అక్బర్ అనే యువకుడు రెండు రోజుల క్రితం మృతి చెందగా మంగళవారం ఆయన కుటుంబ సభ్యులను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పరామర్శించారు. మండలానికి చెందిన జెడ్పీకోప్షన్ సభ్యుడు ఎండి కాసిం సోదరుడు అల్లావుద్దీన్ కుమారుడైన అక్బర్ ఉపాధి కొరకు హైదరాబాద్‌లోని ఓ కంపెనీలో పని చేస్తూ భార్యాపిల్లలతో అక్కడే ఉంటున్నాడు. కాగా ఈనెల 1న రాత్రి గుండెపోటుకు గురై మృతి చెందాడు. విశయం తెలుసుకున్న ఎమ్మెల్యే మంగళవారం ఆ గ్రామానికి వెళ్లి కాసింతో పాటు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గూడూరు తహసిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేసారు. ఆయన వెంట ముక్కా లక్ష్మణ్‌రావు, రహీం, కటార్‌సింగ్‌లతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు ఉన్నారు.

## గూడూరులో నేడు బస్‌పాస్ మేళా

గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మండలంలోని దివ్యాంగులకు ఈనెల 5న గూడూరు మండల కేంద్రంలో బస్‌పాస్ మేళా నిర్వహిస్తున్నట్లు నర్సంపేట బస్‌డిపో బస్‌పాస్ కోఆర్డినేటర్లు మాధవ్, దేవేందర్‌లు తెలిపారు. గూడూరులోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించే ఈ మేళాకు మండలంలోని దివ్యాంగులు తరలి వచ్చి బస్‌పాస్‌లు తీసుకోవాలని కోరారు. మేళాకు వచ్చే దివ్యాంగులు తమ వెంట సదరం సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలతో పాటు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు తెచ్చుకోవాలని, బస్‌పాస్ చార్జీల కింద రూ.50లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ మేళాను డిఎం విజయమాధురి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పల్లె పల్లెకు ఓబిసి పోస్టర్ ఆవిష్కరణ



వేములవాడ, ప్రభాతవార్త :

బిజెపి ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో పల్లె పల్లెకు ఓబిసి– ఇంటింటికి బిజెపి అనే పోస్టర్‌ను ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ మంగళవారం వేములవాడలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 6న బిజెపి ఆవిర్భావ దినోత్సవం నుండి ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి వరకు ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ఇంటింటికి నరేంద్ర మోడీ ఓబిసి ప్రధానమంత్రిగా ఉండడం మూలంగా ఓబిసిలకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పనులు, కేంద్ర ప్రభుత్వం పథకాలని ప్రతి గ్రామంలో ఇంటింటికి కరపత్రం ద్వారా తీసుకెళ్లే ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే గత 9 సంవత్సరాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బిసిలను ఏవిధంగా అణిచివేస్తున్నాడో ఈ కరపత్రం ద్వారా ప్రజలకు వివరించి రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్‌బాబు, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షుడు నామాల శేఖర్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డమీది శ్రీనివాస్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మహంకాళి శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నపత్రాలు లికేజి పునరావృతం కాకూడదు

## వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి



**మహబూబాబాద్, ఏప్రిల్04, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రశ్నపత్రాలు లికేజి కాకుండా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం హైద్రాబాద్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో వివిధ జిల్లాల కలెక్టర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న పదొవతరగతి పరీక్షల్లో లికేజి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పది పరీక్షల నిర్వహణలో 57వేల మంది విదులు నిర్వహిస్తున్నారని, పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ధైర్యం చెప్పాలన్నారు. పరీక్షా కేంద్రాల ప్రాంతాల్లో 144సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్‌లు అనుమతించొద్దని, ఉన్నతాధికారులు సైతం ఫోన్‌లను తీసుకవెళ్లవద్దని తెలిపారు. ప్రశ్నపత్రాల రవాణ సమయంలో పోస్టల్ అధికారులకు అవసరమైన భద్రతా సహకారం అందించాలన్నారు. క్షేత్రస్థాయి వరకు ఎక్కడా అలసత్వం జరుగకుండా అప్రమత్తం వహించాలన్నారు. వీడియెకాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ శశాంక సంబందిత అధికారులతో మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ఆరోగ్య మహిళ పరీక్షలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక



**కురవి, ఏప్రిల్04, ప్రభాతవార్త**

ఆరోగ్య మహిళ స్క్రీనింగ్ పరీక్షలు ముందుగా మహిళా ఉద్యోగినిలకు, ప్రజాప్రతినిధులకు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలోని ఏకలవ్య మోడల్ స్కూల్‌లో జరుగుతున్న పది పరీక్షకేంద్రాన్ని తనిఖీ చేశారు. సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. మండలంలోని బాల్యతండాలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిభిరాన్ని సందర్శించి నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. శిభిరం నిర్వహణకు అనుకూలమైన వాతావరణాన్ని ఎంపిక చేయాలని సర్పంచ్ శ్రీనివాస్‌కు సూచించారు. అనంతరం నెరడలోని ప్రైమరి స్కూల్‌లో చేపడుతున్న మన ఊరు– మనబడి అభివృద్ధి పనులను పరిశీలిస్తూ పనులను వేగవంతంగా చేయాలని పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేగ్రామంలో నర్సరీని సందర్శించి మొక్కలు వేసవిలో ఉష్ణోగ్రతకు తట్టుకునేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట ఎంపిపి పద్మారవినాయక్, నేరడ సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, ఆయాశాఖల అధికారులు రామారావు, ఉమాగౌరీ, మహేష్, తహశీల్దార్ ఇమ్మానుయెల్, ఎంపిడివో సరస్వతి, బుచ్చయ్య, రాములు, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# బంగారు తెలంగాణే కేసీఆర్ లక్ష్యం

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**దేవరుప్పుల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**

బంగారు తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యం అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని చిన్నమడూరు గ్రామంలో బీఆర్ఎస్ చిన్నమడూరు, కోల్కొండ ఎంపీటీసీల పరిధిలోని గ్రామాల ప్రజలు దేవరుప్పుల మండలకేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో దేవరుప్పుల కామారెడ్డిగూడెం ఎంపీటీసీల పరిధిలోని గ్రామాల కార్యకర్తల ఆత్మీయ సమ్మెళనంలో మంత్రి దయాకర్‌రావు ఆయన సతీమణి ఉషాదయాకర్‌రావుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్‌పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, బంగారు తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు. మ్యానిఫెస్టోలో లేని పథకాలను ఇచ్చిన మహాత్ముడు సీఎం కేసీఆర్ అన్నారు. రైతుబంధు, రైతుబీమా, మిషన్ భగీరథ పథకాలు దేశానికే ఆదర్శం అని, మూడుసంవత్సరాలలో కాళేశ్వరం ప్రాజెక్టు పనులు పూర్తిచేసి నీళ్లు ఇచ్చిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలవుతున్నాయా అనిప్రశ్నించారు. కేసీఆర్ పరిపాలనలోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని, తెలంగాణలో అమలువుతతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. కేంద్రం తెలంగాణపై కక్షసాధింపు చర్యతప్ప అభివృద్ధికి పైసా సహాయం చేసింది లేదని, బీజేపీ నేతలు ప్రభుత్వంపై విమర్శలు మాని కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు సాధించాలని మంత్రి దయాకర్‌రావు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, నాయకులు విక్రమ్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, వంగ అర్జున్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల రమేష్‌రెడ్డి, కోతి ప్రవీణ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# గ్రామాల పురోగతి సమస్యలను పరిష్కరించడానికి ఆత్మీయ సమ్మేళనాలు

## రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**పాలకుర్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**

గ్రామాలలో పార్టీ శ్రేణులను ప్రత్యేకంగా కలుసుకుని వారితో మాట్లాడి ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని వివరించడంతోపాటు ఇంకాజరగాల్సిన పురోగతిపై చర్చించి సమస్యలను పరిష్కరించడానికే ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చెప్పారు. మంగళవారం మండలకేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మండలంలో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనాల ఏర్పాట్లపై సమీక్ష సమవేశం నిర్వహించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనాలకు పార్టీ శ్రేణులనుంచే కాకుండా ప్రజలనుంచి కూడా మంచి స్పందన లభిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇప్పటివరకు పాలకుర్తి నియోజకవర్గంలో నిర్వహించిన పలు ఆత్మీయ సమ్మేళనాలకు పార్టీశ్రేణుల నుంచి ప్రజలనుంచి మంచి స్పందన వచ్చినట్లు చెప్పారు. త్వరలో పాలకుర్తి మండలంలో నిర్వహించనున్న టీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలకు చేయాల్సిన ఏర్పాట్లపై నిర్వహించాల్సిన గ్రామాలపై అలాగే సమ్మేళనాలు నిర్వహించే పద్ధతిపై మంత్రి పార్టీ ముఖ్యనాయకులకు వివరించారు.

పెద్దగ్రామాలైతే ఒకటిరెండు గ్రామాలకు మించకుండా సమావేశాలు నిర్వహించాలని ఒకవేళ చిన్నగ్రామాలు ఉంటే మూడునుంచి నాలుగు గ్రామాల వరకు ఎంపిక చేసుకుని ఏదో ఒక గ్రామంలో ఈ సమ్మేళనాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. పార్టీ ముఖ్యనాయకులు పార్టీ బాధ్యులు ప్రజాప్రతినిదులు పార్టీ కార్యకర్తలు అలాగే పార్టీకి చెందిన అనుబంధ సంఘాల నాయకులు మొదలగు వారికి సమాచారం ఇవ్వాల్సిందిగా మంత్రి తెలిపారు. ఆసక్తిగా వచ్చే ప్రజలను అనుమతించాలని, ఆరోజు భోజనాలు వడ్డించి అందరిని ఆత్మీయంగా పలకరించుకోవాలని తెలిపారు. సమావేశంలో ప్రజాప్రతినిదులు, పార్టీ శ్రేణులు, గ్రామాల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# జోరుగా జీరో దందా...!

## ఇసుక దందాలపై స్పందించిన సంయుక్త కలెక్టర్

## అక్రమ ఇసుక లారీలను పట్టుకున్న జేసీ

## ఫిదా అవుతున్న మండల ప్రజలు

**మల్హర్‌రావు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**

మల్హర్‌రావు మండలంలోని ఇసుక క్వారీలల్లో జీరో దందా జోరుగా ఇసుక వ్యాపారం ఇబ్బడి ముబ్బడిగా కొనసాగుతూనే ఉంది. అధిక లోడ్‌తో పరిమితికి మించిన వేగంతో ప్రయాణీకులను, బాటసారులను, ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ఇసుక జీరో దందాపై పలుమార్లు అనేకమంది జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడంతో, వారి పాపం పండిందన్నట్లుగా మంగళవారం జిల్లా సంయుక్త కలెక్టర్ కూరాకుల స్వర్ణలత స్పందించి ఇసుక వ్యాపారంపై దృష్టి సారించారు. ఇసుక అక్రమార్కులు జీరో దందాలలో ఆరితేరినట్లు విశ్వసనీయ సమాచారం. తాము ఆడిందే ఆట పాడిందే పాటగా కొందమందిని ఆకర్షితులుగా చేసుకొని స్థానిక అధికారులను సైతం ఇటు మరల్చకుండా చేసుకొని వారి దందాను కొనసాగించుకోవడం కొసమెరుపుగా మారింది. వివరాల్లోకి వెళితే...జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలోని మల్లారం రావులపల్లి నుండి అక్రమంగా తరలిస్తున్న అక్రమ ఇసుక లారీలను జాయింట్ కలెక్టర్ కూరాకుల స్వర్ణలత మంగళవారం పట్టుకొని తనిఖీ చేశారు. జీరో వ్యాపారం సాగిస్తున్న అక్రమ లారీలను పట్టుకొని కొయ్యూరు పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది. కాగా మల్లారం గ్రామ సమీపంలోని మానేరు నుండి ఎలాంటి డీడిలు లేకుండా ఇసుక లారీలను తరలిస్తున్నా, ఓవర్‌లోడ్‌తో పాటు లారీలు వెళుతున్న మండల అధికారులు మాత్రం చోద్యం వహిస్తున్నారని పలువురు ప్రజానీకం ఆరోపిస్తున్నారు. పట్టపగలే అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలను జేసీ స్వర్ణలత ఆకస్మికంగా తనిఖీ చేసి పట్టుకొని లారీలను పోలీసుకలు అప్పగించడమే ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

# పదవ తరగతి పరీక్షా సరళిని పరిశీలించిన కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ పట్టణంలో మంగళవారం నాడు నిర్వహించిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమశాఖ పాఠశాల సెంటర్ ఎ, సెంటర్‌బి, సెయింట్‌పాల్స్ హైస్కూల్, స్టేషన్‌రోడ్డులోని ప్రభుత్వ పాఠశాలలో పరీక్షా సరళిని కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, తాగునీరు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని మాస్‌కాపియింగ్ జరగకుండా చూడాలని పరీక్షా కేంద్రాలకు ఇతరునుల ఎట్టిపరిస్థితుల్లో అనుమతించవద్దని, సెంటర్లలో విధులు నిర్వహించే సిబ్బంది ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విధులు నిర్వహించాలని పరీక్షా విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఆయన ఆదేశించారు. అలాగే అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ పట్టణంలోని ఏకశిల హైస్కూల్, పెంబర్తిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను పరిశీలించారు.



